విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 05 ఫిబ్రవరి 2025   8 పేజీలు

అక్రమార్కులకు అడ్డుకట్ట

- ఉచిత ఇసుకను దారిమళ్లిస్తే సహించం..
- నిజమైన లబ్దిదారులకు అందే వరకు పోరాటం చేస్తాం..
- మన సంపద పొరుగు రాష్ట్రాలకు తరలి పోకూడదన్నదే ప్రధాన ఉద్దేశ్యం...
- ఇసుక రీచ్‌లను పరిశీలించిన జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్, సీపీఐ బృందం

విశాలాంధ్ర-వత్సవాయి /జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది అక్రమార్కులు అడ్డుఅదుపు లేకుండా యదేచ్ఛగా ఇసుక దోపిడికి పాల్పడుతున్నారు. ప్రజా ప్రయోజనాలు లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులే అక్రమార్కులకు అండదండలు అందిస్తూ నీకింత నాకింత అంటూ కోట్లాది రూపాయిలు పంచుకుంటున్నారు. ప్రభుత్వం కళ్లుగప్పి గుట్టు చప్పుడు కాకుండా సహజ వనరులను దోచేస్తూ అక్రమ మార్గాలలో ఇతర రాష్ట్రాలకు తరలింపు చర్యలకు పాల్పడుతున్నా చూసిచుడనట్లుగా అధికార యంత్రాంగం వ్యహరిస్తోంది. ప్రజా సమస్యలపై పోరాటపటిమ గల సీపీఐ పార్టీ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోరుబాట పట్టింది. అనేక ఆటంకాలు, బెదిరింపులు ఎదురైన వెనకడుగు వేయించుకుండా ఇసుక అక్రమ దోపీడిని నిలవరించేందుకు పోరాటాలు చేస్తువస్తోంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పరిశీంచిందేకు సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ నేతృత్వంలోని బృందం నడుం బిగించింది. మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధి లో పలు ఇసుక రీచ్ లు మరియు సరిహద్దు చెక్ పోస్ట్ లను ఈ బృందం సందర్శించి పలు అంశాలపై కూలంకుషంగా తెలసుకునే ప్రయత్నం చేశారు. ఈ పర్యటనలో భాగంగా లింగాల, కన్నెవీడు, ఇందుగపల్లి, మల్కాపురం, గంగ్రాయి గ్రామాల మీదుగా ఇందుగపల్లి ఇసుక రీచ్‌ని మరియు గంగ్రాయి, నేషనల్ హైవే 65 పై వద్ద గల సరిహద్దు చెక్ పోస్ట్‌లను పరిశీలించి తెలుకున్న అంశాలను -మిగతా 2 లో ...

మాధవ్‌ను విడుదల చేయాలి

అక్రమ అరెస్ట్ చేసిన ఎస్పీని సస్పెండ్ చేయాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్‌ను తక్షణమే రిమాండ్ నుంచి విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి యశ్వంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టులు చేసిన అన్నమయ్య జిల్లా ఎస్పీను సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం చేపట్టారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివ, యశ్వంత్‌లు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభలో న్యాయమైన డిమాండ్లతో నిరసన తెలిపిన ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్‌ను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేయడం -మిగతా 2 లో ...

భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును

తక్షణమే పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల ఆర్థిక భరోసా కల్పించేందుకు భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును తక్షణమే పునరుద్దరించాలని ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన కార్యాలయంలో మంగళవారం రాష్ట్రస్థాయి "జనవాణి" కార్యక్రమం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానిక ఇన్‌చార్జిగా ఉన్న ప్రభుత్వ విప్ , జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కు ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర నాయకులు బృందం వినతిపత్రం అందచేసారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వెంటనే కార్మికమంత్రి వాసంసెట్టి సుభాష్ తో మాట్లాడటం జరిగిందని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎస్ వెంకట సుబ్బయ్య తెలిపారు. ఐఎఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని గతంలో మంత్రి ఇచ్చిన హామీపై జరిగిన పురోగతి విషయమై ఆయన ఆరా తీశారని తెలిపారు. కమిటీ ఏర్పాటుపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని , దానిని త్వరలో ప్రకటిస్తామని మంత్రి సుభాష్ తెలిపారని చెప్పారు. భవననిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాడేపల్లిగూడెం సభలోనే హామీ ఇచ్చారని సమస్య పరిష్కారం అయ్యేవరకూ తనకూ -మిగతా 2 లో ...

అదే దందా...అదే తీరు!

కొండలు తవ్వుకుపోతున్న అక్రమార్కులు... పాలకులు మారినా ఆగని దోపిడీ

> విస్సన్నపేట మండలంలో పెద్దఎత్తున గ్రావిల్ తరలింపు గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది. నాటికీ, నేటికీ అధికారపక్షం, దందా చేసే వ్యక్తులు మారారు మినహా, వ్యవస్థ అలాగే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే విస్సన్నపేట మండలంలో పలు కొండలు, గుట్టలు, గ్రావిల్ భూములు అధికంగా ఉన్న మామిడి తోటల్లో గతంలో తవ్వకాలు జరగ్గా, ఇవి నేటికీ కొనసాగుతుండటంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

విశాలాంధ్ర-విస్సన్నపేట : ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, లేదా పేదల నివాస గృహాలకు గ్రావిల్ అవసరం ఉంటుంది. దీన్ని సాకుగా చూపి, పెద్దఎత్తున వ్యాపార అవసరాలకు మండలంలోని పలు గ్రామాల నుంచి గ్రావిల్ తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం, గ్రావిల్ తరలింపు చేపట్టాల్సి ఉంటే తొలుత ఎంత మేరకు గ్రావిల్ అవసరం, ఇది ఎక్కడ లభిస్తుందన్న విషయమై భూగర్భ, ఖనిజశాఖకు ధరఖాస్తు చేసుకోవలసి ఉంది. సంబంధిత శాఖ ఈ విషయాన్ని పరిశీలించి, పర్యావరణ, ఇతరత్రా నష్టం వాటిల్లే అంశాలపై విచారించాలంటూ డివిజన్ రెవిన్యూ అధికారులకు తెలియజేస్తుంది. వారు మండల రెవిన్యూశాఖ ద్వారా ఎటువంటి నష్టాలు, ఎవరికీ ఇబ్బందులు లేవన్న విషయాన్ని నిర్ధారించి డివిజన్ అధికారుల ద్వారా భూగర్భ, ఖనిజశాఖకు పంపితే, వారు తరలించే మొత్తం గ్రావిల్‌కు సుమారు యూనిట్‌కు రూ.20లు చొప్పున వసూలు చేసి, అనుమతులు జారీ చేస్తుంది. క్షేత్రస్థాయిలో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

అక్రమార్కులకు అడ్డుకట్ట

వివరించేందుకు .స్థానిక సీపీఐ పిల్లలమర్రి భవన్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పథకాని ప్రవేశ పెట్టారు.దీనిలో యన్.టి.ఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక రీచ్ ల నుండి ఉచిత ఇసుకను కొందరు నాయకులు వారి అనుచరులు కలిసి సరిహద్దు రాష్ట్రానికి అక్రమంగా ఉచిత ఇసుకను తరలిస్తున్నారని, జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ పరిధిలో ఇప్పటికే 55 కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీసులు పేర్కొనటమే మా పోరాటానికి నిదర్శనం అని అన్నారు.ఆ సందర్భంలో సరిహద్దు ప్రాంతంలో ఉన్న గండ్రాయి చెక్ పోస్ట్ ల వద్ద భూభారి గేట్లు నిరుపయోగంగా ఉన్నాయని, ఉన్న ఒక్క సిసి కెమెరా పనిచేయకపోతే అక్రమ రవాణా సుసాధ్యం అవుతుందని, దీని పైన పోలీసు శాఖ దృష్టి పెట్టాలని అన్నారు.నేషనల్ హైవే 65 పై చెక్ పోస్ట్ వద్ద గల నిఘా నేత్రలు వాహనాలను చూడాలే తప్ప,భూమి వైపు చూడటం సరికాదన్ని ,మరింతగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.ఉచిత అక్రమ రవాణా నివారించడానికి అవసరమైతే అఖిల పక్షం ఏర్పాటు చేసి, అక్రమార్కుల భరతం పట్టాలని అన్నారు. కమ్యూనిస్టులు ప్రజల కోసం పనిచేసే వారేని,ప్రజల సహకారంతో ప్రజా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలలో సహజ వనరులను ఎవ్వరు దోపిడి చేసిన సీపీఐ సహించదని, ప్రస్తుతం పోరాటం వల్ల అక్రమ రవాణా ఆగిందని,భవిష్యత్తు లో ఇసుక అక్రమ రవాణాని ఎవ్వరు చేస్తున్న ప్రజల పక్షాన పోరాటం చేస్తోందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మరియు జిల్లా నాయకులు బుట్టి రాయప్ప, జిల్లా భవన నిర్మాణ కార్యదర్శి సోనా రాజు, జిల్లా ఏవైయఫ్ అధ్యక్ష, కార్యదర్శి కరిసే మధు,లంకా గోవింద రాజులు,సామాజిక కార్యకర్త పల్లేటి కౌమిది,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గోడెల జనార్ధన్,జగ్గయ్యపేట నియోజకవర్గ,పట్టణ నాయకులు షేక్ అసదుల్లా,బోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు,వై భాను, వత్సవాయి మండలం కార్యదర్శి షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

మాధవ్‌ను విడుదల చేయాలి

తగదని అన్నారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరు అధికారంలోకి వచ్చాక ఒక తీరుగా వ్యవహరించడం సరికాదన్నారు. మన ప్రభుత్వం వస్తుంది మీరు నేరుగా సమస్యలు మా దృష్టికి తీసుకురావచ్చుని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘ నాయకులకు మీరిచ్చిన గౌరవ మర్యాదలు అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడికి పోయాయని నిలదీశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులకు పని పాట లేక కార్యక్రమాన్ని తప్పుదారి పట్టించడానికి నిరసన తెలుపుతున్నారని ముఖ్యమంత్రి మాట్లాడటం సిగ్గుచేటని, తక్షణమే ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్ళిన ముఖ్యమంత్రిని అడ్డుకోవడానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధంగా ఉంటారని అన్నారు. లాఠీలు, తూటాలు ఉద్యమాలను ఆపలేవని, ఒక్క విద్యార్థి నాయకుడిని అరెస్టు చేస్తే వందలాది మంది విద్యార్థులు విజయవాడలోని మీ కార్యాలయాన్ని ముట్టడించడానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. రిమాండ్ విధించిన ఏఐఎస్ఎఫ్ నాయకులను తక్షణమే విడుదల చేయకపోతే విజయవాడలో మీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ప్రణీత్, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు డేవిడ్, సాగర్, కిరణ్, బూమేష్, తేజ, సుమంత్, బాబు, అంకమరాజు తదితరులు పాల్గొన్నారు.

భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలి

బాధ్యత ఉందని శ్రీనివాస్ చెప్పారన్నారు.. జనవాణికి రాష్ట్ర యూనియన్ నాయకులు వచ్చిన విషయాన్ని పవన్ కళ్యాణ్ గారి దృష్టిలో పెడతానని బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. వినతిపత్రం సమర్పించిన బృందంలో ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, యూనియన్ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ ఉన్నారు.

అదే దందా...అదే తీరు !

ఇలా అనుమతులు పొందిన దాఖలాలు మచ్చుకు కూడా కనిపించని దుస్థితి నెలకొంది. పుత్రేల, విస్సన్నపేట, కొండపర్వ గ్రామాల్లో కొండలు, గుట్టలు, మామిడితోటల్లో భారీఎత్తున తవ్వకాలు చేసి, గ్రావిల్‌ను వ్యాపార అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. పేదలు సాగు చేసుకుంటున్న అస్సైన్డ్ మామిడితోటల్లో గ్రావిల్ ఉందని తెలిస్తే, లీజు, అగ్రిమెంటుపై కొనుగోలు ద్వారా సదరు ప్రాంతాన్ని తమ గుప్పిట్లోకి తీసుకుని, ఇక్కడి గ్రావిల్‌ను యధేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం ఇటీవల ప్రభుత్వం అమలులోకి తెచ్చిన లాండ్ గ్రాబింగ్ చట్టానికి విరుద్ధమని తెలిసినా, అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడైనా చెరువులు, కొండలు, గుట్టలను తవ్వుతున్నట్లు ఫిర్యాదులు అందితే అధికారులు హుటాహుటిన తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని, తవ్వకాలను అడ్డుకుంటున్న సందర్భాలు గత, ప్రస్తుత ప్రభుత్వ హయాంలలో జరుగుతోంది. ఇలా దాడి చేసిన సందర్భాల్లో వాహనాలను సీజ్ చేస్తున్నట్లు ప్రకటించి, తమ కార్యాలయానికి తీసుకురావటం, అప్పటికప్పుడు నామమాత్రపు జరిమానాతో కొన్ని గంటలు, లేదా ఒకటి, రెండు రోజుల్లో వదిలివేయటం జరుగుతోంది. ఇటు తవ్వకందారులు ఎవరి నుంచి అధికారులకు ఫిర్యాదులు అందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవటం, అనుకోకుండా ఫిర్యాదులు అందితే నామమాత్రపు చర్యలతో బయటపడటం, తిరిగి యధావిధిగా తమ కార్యకలాపాలు కొనసాగించటం జరుగుతోంది. తాజాగా తాతకుంట్ల పంచాయతీలో చెరువు నుంచి మారేమండకు గ్రావిల్ తరలిస్తుండగా, జరిగిన ప్రమాదంలో చాత్రాయి గ్రామానికి చెందిన యువకుడు తీవ్రగాయాలపాలై విజయవాడలో చికిత్స పొందుతున్నారు. కొండపర్వ గ్రామంలో రాత్రి సమయాల్లో యధేచ్ఛగా మట్టి, గ్రావిల్ తరలింపు సాగుతున్నా, పట్టించుకున్నవారు లేరని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదల గృహనిర్మాణం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన గ్రావిల్ తరలింపులో ప్రభుత్వం నిబంధనలు సడలించి, నూతన విధానం అమలు చేయాల్సిన అవసరం ఉంది. మండలస్థాయి రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.

సలాం నమస్తే గుంటూరు సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వరల్డ్ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక రాజాగారి తోటలో ఉన్న స్టార్ కన్వెన్షన్ నందు సలాం నమస్తే గుంటూరు సొసైటీ, హోప్‌విన్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'సర్వైకల్ క్యాన్సర్‌ను ఎలా నివారించుకోవాలి వంటి విధానాలు'పై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సలాం, డాక్టర్ సునీత, డాక్టర్ సారిక, శేషం సుబ్బారావు, ఎస్.మార్క్, సిబ్బంది పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి : అన్నదానం ఆకలిని తీర్చగలిగితే అక్షదానం అజ్ఞానాన్ని తొలగిస్తుందని శ్రీతులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం విద్యార్థులకు ఎస్టీయూ వారిచే రూపొందించిన స్టడీ మెటీరియల్ దుర్గి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడిగొప్పుల, ఓబులేసునిపల్లె పాఠశాలలోని పదవ తరగతి 120 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. తర్వాత మండలంలోని ఎస్టీయూ స్టడీ మెటీరియల్ అందజేసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిడ్స్(పరీక్ష సామాగ్రి)ని కూడా అందజేస్తామన్నారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తున్నదని, దానిలో భాగంగా ఎస్టీయూ వారిచే రూపొందించబడిన మెటీరియల్ అందించుటకు మా సంస్థ సహకారం అందించామని, విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి స్కాలర్‌షిప్ కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసునిపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాస రావు, అడిగొప్పుల పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం టి.శ్రీనివాసరావు, వీరేశ్వరరావు, భీమా అప్పారావు, బూసాని శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **ABDUL KHADHAR SHAKE** S/o. (Late) **Shake Chad Basha** (Old Name), Resident of Door No.2-104, Dechavaram Village, Nekarikallu Mandal, Palnadu District - 522603, Andhra Pradesh. I have changed my name as **SHAIK ABDUL KHADAR** S/o. (Late) **Shaik Chan Basha** (New Name). Hereafter my name is known as **SHAIK ABDUL KHADAR** S/o. (Late) **Shaik Chan Basha** (New Name).

లింకు దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటి, ఏటి అగ్రహారం 4వ లైను, లక్ష్మీ ప్రియం అపార్ట్‌మెంట్, **ఫ్లాట్ నెం.303రు** కాపురస్తులు **లేటు పెనుగొండ రామకృష్ణారావు గారి కుమారుడు పెనుగొండ దుర్గాప్రసాద్ (సెల్: 6304950338)** అను నేను తెలియజేయునది- నా భార్య **పెనుగొండ మాధవిలత** గారి పేరిట గుంటూరు సిటి, ఏటి అగ్రహారం 4వ లైను **డి.నెం.104/1ఎ** నందలి లక్ష్మీ ప్రియం అపార్ట్‌మెంట్‌లో **ఫ్లాట్ నెం.303రు** కలదు. ఈ ఆస్తి నా భార్యకు నేను దఖలు **దస్తావేజు నెం.10426/2012** ద్వారా **(నల్లపాడు ఎస్ఆర్ఓ)** రిజిష్టరు జరిపించడమైనది. నా భార్య **ది.25-04-2021న** మరణించినారు. మాకు మా దాంపత్య జీవితములో ఎటువంటి సంతానము కలగలేదు. కావున నా భార్యకు నేను మాత్రమే కుటుంబ సభ్యుడిగా ఉన్నాను మరియు పైన పేర్కొన్న ఆస్తికి కూడా నేనే హక్కుదారుడను. కాగా పైన పేర్కొన్న దస్తావేజునకు సంబంధించిన లింకు దస్తావేజులు అనగా విక్రయ **దస్తావేజు నెం.3793/2011 (నల్లపాడు ఎస్ఆర్ఓ) మరియు** విక్రయ **దస్తావేజు నెం. 4260/2009 (నల్లపాడు ఎస్ఆర్ఓ)** ఒరిజినల్స్‌ను ఒక కవరులో పెట్టుకుని ఏటి అగ్రహారం 4వ లైను నుండి గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసుకు పని నిమిత్తం టూవీలర్‌పై వెళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినవి. సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ సం.1101, 11వ అంతస్తు, సిగ్నస్ ప్లాట్.71ఎ, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారుపేరు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. **FEDVIJSTL0491866** **1.ఎం/ఎస్. శ్రీ గంగమ్మతల్లి డెయిరీ ఫామ్ (రుణగ్రహీత) దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న** **2. నల్లగొర్ల శ్రీనివాసరావు తండ్రి చెన్నయ్య నల్లగొర్ల (సహ-రుణగ్రహీత, తనఖాదారు) ఇద్దరూ నివసించునది-** డోర్ నెం 1-59/ఏ పాత ట్యాంకి ఎదురు రోడ్డు ,శివారెడ్డిపాలెం -522509. **3. శ్రీనల్లగొర్ల చెన్నయ్య తండ్రి ఆంజనేయులు (సహ-రుణగ్రహీత)** **4. శ్రీ నల్లగొర్ల రమాదేవి భర్త చెన్నయ్య (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది:** - డోర్	గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్ఓ, ఇంతకుముందు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరు గ్రామం డి.నం.371, మున్సిపల్ అసెస్మెంట్ నం:1021145071, డి.నం.1-59/ఏ, అన్ని అనుభవ హక్కులతో 219.55 చదరపు గజాల విస్తీర్ణపు ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: మునిసిపల్ రోడ్డు-26.1 అడుగులు, పడమర: నామాల శంకర్ ఆస్తి-35.2 అడుగులు, ఉత్తరం: శ్రీమతి నల్లగొర్ల రమాదేవి ఆస్తి భాగం (33 అ॥లు.) మరియు నల్లగొర్ల పెద్ద అంకమ్మ ఆస్తి భాగం (32 అ॥లు)-65 అడుగులు. దక్షిణం : నల్లగొర్ల రాజు ఆస్తి-32 అడుగులు, మళ్లీ తూర్పు: నల్లగొర్ల రాజు ఆస్తి-8.9 అడుగులు, మళ్లీ దక్షిణం: బీరక రాజశేఖర్ ఆస్తి- 32.6 అడుగులు.	**తేదీ: 27-01-2025** తేదీ: 17.01.2025 నాటికి **రూ. 21,61,170 /-** (ఇరవై ఒక్క లక్షల అరవై ఒక్క వేల నూట డెబ్బై రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04/01/2025**
2	రుణ ఖాతా నెం. **FEDVIJSTL0491560** **1.ఎం/ఎస్. ఎస్‌పీజె వాటర్ ప్లాంట్ (రుణగ్రహీత, యజమాని) చిరునామా:** డోర్ నం.7 542, తిప్పర్ల బజార్, సీపీఎం ఆఫీస్ దగ్గర, పిన్-522503. **2. శ్రీ వెంకట శేషగిరిరావు రాస్యం (హామీదారు) తండ్రి హనుమంతరావు నివసించునది:** డి.నం.4-375/ఏ, ముఖి నగర్, మంగళగిరి-522503. **3. శ్రీ సుబ్రహ్మణ్యం చెరువు, తండ్రి శివరామ్‌ప్రసాద్ (సహ-రుణగ్రహీత, తనఖాదారు)** నివసించునది: డి.నం.1-891, స్టేషన్ రోడ్డు, గుంటూరు, మంగళగిరి-522503.	గుంటూరు జిల్లా, మంగళగిరి పట్టణం, మంగళగిరి మున్సిపాలిటీ పరిధి, స్టేషన్ రోడ్డు, డోర్ నం.1-891, అసెస్మెంట్ నం.904, నవులూరు గ్రామంలో డి.నం. 111/1 మరియు 113/1 ఆధారంగా గల 617.1 చదరపు గజాలు లేదా 515.97 చదరపు మీటర్ల విస్తీర్ణపు ఇంటి స్థలంలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు మరియు ఇంటి స్థలంతో నివాసిత ఆర్‌సిసి భవనం యొక్క ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: ఐటెమ్ నం.2 ఆస్తి, పడమర: రైల్వే పోరంబోక్ స్థలం, ఉత్తరం: మస్నవ బాబూరావు ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు.	**తేదీ: 20-01-2025** తేదీ: 17.01.2025 నాటికి **రూ.19,32,772/-** (పంతొమ్మిది లక్షల ముప్పైరెండు వేల ఏడు వందల డెబ్బైరెండు రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04-10-2024**
3	రుణ ఖాతా నెం. **No. FEDVJJ0HL0527553** **1.చిమటా ప్రశాంత్‌బాబు (రుణగ్రహీత, తనఖాదారు) తండ్రి నాగ మల్లికార్జునరావు, 2. చిమటా రమాదేవి** (సహ-రుణగ్రహీత), ఇద్దరూ నివసించునది: డి.నం.1-198, అల్లూరివారిపాలెం, ఐక్కురు-522601.	పల్నాడు జిల్లా, అమరావతి ఎస్ఆర్ఓ ప్రాంతం, అమరావతి మండలం, అమరావతి గ్రామంలోని సర్వే నెం.256/ఏ-1ఏ2 కలిగి నందు 129.6 చదరపు గజాల స్థలం, దీనిలో డోర్ నెం. 10-34/1, అసెస్మెంట్ నెం. 2764 ద్వారా లెట్రిన్ & బాత్‌రూమ్‌తో పాటు 380 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం. సరిహద్దులు: తూర్పు: మసీదుకు చెందిన ఆస్తి-37 అడుగులు, పడమర: షేక్ సుభానీకి చెందిన ఆస్తి- 7 అడుగులు, ఉత్తరం : ఉమ్మడి మార్గం 4 అడుగులు, దక్షిణం: పటాన్ నాగుల్ మీరాకు చెందిన ఆస్తి-38 అడుగులు.., మళ్లీ పడమర: ఉమ్మడి మార్గం 30 అడుగులు, మళ్ళీ ఉత్తరం: షేక్ జాని బాషాకు చెందిన ఆస్తి-34 అడుగులు.	**తేదీ: 27-01-2025** తేదీ: 17.01.2025 నాటికి **రూ.23,56,713 /-(** ఇరవైమూడు లక్షల యాభైఆరు వేల ఏడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04/01/2025**

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది.

ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి **ఫెడ్‌ఫినా** కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు.

ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా **ఫెడ్‌ఫినా**కు ఉంది. ఈ పరిహారం **ఫెడ్‌ఫినా**కు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.

హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి,చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) **ఫెడ్‌ఫినా** యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

తేదీ : 05/01/2025
ప్రదేశము : గుంటూరు

సం/- (అధీకృత అధికారి),
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

బైక్ దొంగల అరెస్ట్

రూ.17 లక్షల విలువైన మోటార్ బైకులు స్వాధీనం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణ, రూరల్, తాడేపల్లి విజయవాడ తదితర ప్రాంతాలలో మోటార్ బైకుల చోరీ ముఠాను అరెస్ట్ చేసినట్లు గుంటూరు జిల్లా ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ తెలిపారు. మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ ఐదు నెలలుగా మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ తదితర ప్రాంతాలలో మోటార్ బైకులు అపహరణకు గురవుతున్నాయియని వచ్చిన ఫిర్యాదుల మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్పీ రవికుమార్, మంగళగిరి డీఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ, మంగళగిరి పట్టణ సీఐ డి.వినోద్ కుమార్, ఎస్ఐలు బృందాలుగా ఏర్పడి బైక్ చోరీలపై నిఘా పెట్టారు. దీంతో నల్లపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో టిడ్కో గృహాల సముదాయంలో నివాసముంటున్న నిసనం సతీష్, పేర్ల వినోద్, షేక్ గౌస్య ఈ ముగ్గురు ముఠాగా ఏర్పడి బైక్ చోరీలకు పాల్పడుతున్నారు. మంగళవారం కాజా టోల్‌గేట్ వద్ద ఆ ముగ్గురిని అదుపులో తీసుకొని చోరీ చేసిన సుమారు రూ.17 లక్షల విలువ కలిగిన 17 బైక్‌లను స్వాధీనపరుచుకున్నట్లు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ మోటారు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసుకోవాలని, వీల్ లాకర్స్ పెట్టుకోవాలని సూచించారు. అవకాశం ఉన్నంత మేరకు వాహనాలను సీసీ కెమెరా పరిధిలో ఉండే విధంగా పార్కు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మంగళగిరి డీఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ, పట్టణ సీఐ డి.వినోద్ కుమార్, ఎస్ఐ బి.రవీంద్ర నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ మైనారిటీ నాయకుడు మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : టీడీపీ మైనార్టీ విభాగం మండల నాయకుడు, దాచేపల్లికి చెందిన షేక్ రహేమత్ అలీ(44) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. దాంతో కూటమి శ్రేణులు, ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా ఆయన కుటుంబ సభ్యులకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఫోన్ చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి పార్టీ పరంగాను, వ్యక్తిగతంగాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంత్యక్రియలకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: నడికూడి రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. రెంటచింతలకు చెందిన బాపనపల్లి నాగసురేంద్ర (31) ద్విచక్ర వాహనం పై దాచేపల్లి వస్తున్నాడు. అతి వేగంగా వస్తున్న ఈ వాహనం మార్గం మధ్యలో అదుపు తప్పి కింద పడింది. దీంతో నాగ సురేంద్ర అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెనుక వైపు కూర్చున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి పంపించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర-తుళ్లూరు: సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తుళ్లూరు వడ్డెర కాలనీలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సంఘం నియోజకవర్గ కార్యదర్శి కంభంపాటి దేవుని దయ, పల్లపు సోమయ్య, మల్లెల రాజా, మన్యం నరసింహా, వేముల రాజు, వరికుప్పల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుపేదల హక్కులను సాధించేందుకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

సభ్యుల గైర్హాజరుతో నిలిచిన వైస్ చైర్మన్ ఎన్నిక

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పురపాలక సభ్యుల గైర్హాజరు-వైసీపీ కౌన్సిలర్ల కిడ్నాపంటూ ఆరోపణలు-టీడీపీ నాయకుల మోహరింపు.. నడుమ పిడుగురాళ్ల పురపాలక సంఘ వైస్ చైర్మన్ ఎన్నిక నిలిచిపోయింది. సోమవారం నిలిచిన వైస్ చైర్మన్ ఎన్నిక జరిపేందుకు ఆర్డీఓ మురళీకృష్ణ మంగళవారం పురపాలక సమావేశం ఏర్పాటు చేశారు. 32 మంది సభ్యులకు ఐదుగురు మాత్రమే హాజరుకావడంతో కోరం లేక వైస్ చైర్మన్ ఎన్నికను నిలిపివేసినట్లు ఆర్డీవో తెలిపారు. మున్సిపల్ చట్ట పరిధిలో నిలిచిన ఎన్నికపై రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. తిరిగి ఎన్నికల కమీషన్ ఆదేశాలనుసారం వైస్ చైర్మన్ ఎన్నికపై నిర్ణయం ఉంటుందని వివరించారు. కమిషనర్ పర్వతనేని శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్నిక ఏర్పాట్లు నిర్వహించగా డీఎస్పీ జగదీష్ పర్యవేక్షణలో పిడుగురాళ్ల సీఐ వెంకట్రావు, దాచేపల్లి సీఐ భాస్కర్, పలువురు ఎస్సైలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 26వ తేదీన కోటప్పకొండలో జరగనున్న తిరుణాల ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. త్రికోటి స్వామి దేవాలయం పరిధిలో భక్తులు కల్పిస్తున్న సదుపాయాలు, కొండపై ఏర్పాట్లు, ఘాట్ రోడ్డు పక్కన ఉన్న దేవత విగ్రహాల ను శుభ్రం చేసి రంగులు వేయటం, పిల్లల పార్కు బోటు విహార్ పాటు పరిసరాలలరు ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ సుమారు 15 లక్షల మంది భక్తులు దర్శించుకుంటారని ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దేవాలయం ఈవో చంద్రశేఖర రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా మంగళవారం పొన్నూరు టీడీపీ కార్యాలయంలో మాజీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సచివాలయ కార్యదర్శులు ప్రజల నుంచి అందే ఫిర్యాదులు, అర్జీల పట్ల భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నల్లపాడు శ్రీనివాస కాలనీ నివాసితులు మౌలిక వసతులు కోరుతూ అందించిన అర్జీ మేరకు సదరు కాలనీ, నల్లపాడు చెరువు, ఏటుకూరు రోడ్ కంపోస్ట్ యార్డ్, బ్రాడీపేట మస్టర్ పాయింట్‌లను కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. తొలుత శ్రీనివాసకాలనీలో అర్జీ అందించిన స్థానిక ప్రజలతో కలిసి పర్యటించారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డీసీపీ సూరజ్ కుమార్, ఈఈ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఏసీపీ వెంకటేస్వర్లు, ఆర్ఓ రెహ్మాన్ పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ భీమా వర్తింపజేయాలి : ఎంపీ లావు

విశాలాంధ్ర-నరసరావుపేట : రైతుల పంట బీమాను త్వరితగతిన అందజేయడానికి బీమా కంపెనీల సంఖ్యను పెంచాలని, బీమా పరిధిలోకి మరిన్ని పంటలను చేర్చాలని మంగళవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. రైతు పండించే ప్రతి పంటకూ, ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలని కూడా ఆయన కోరారు. తాను పల్నాడు ప్రాంతంకు చెందిన వాడినని తన ప్రశ్నను ప్రారంభించిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు 'రైతులు, వ్యవసాయం... దేశ ప్రగతికి వెన్నెముఖ... ప్రపంచానికే భారతదేశం ఆహార భాండాగారం కావాలని బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా కోరారు. ఫసల్ బీమా యోజనను మరింత మెరుగుపరిచే విషయంలో కేంద్రం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని సభకు తెలిపారు.

ఎస్టీయూ వ్యవస్థాపకులు మొహియుద్దీన్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎస్టీయూ వ్యవస్థాపకులు మఖ్దూం మొహియుద్దీన్ జయంతి వేడుకలను గుంటూరులోని ఎస్టీయూ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి మాట్లాడుతూ మఖ్దూం మొహియుద్దీన్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉర్దూ కవిగా, ప్రముఖ కార్మిక నాయకుడుగా, మాజీ శాసనసభ్యులుగా, మాజీ శాసనమండలి సభ్యులుగా ప్రశంశనీయ పాత్ర పోషించారని కొనియాడారు. అదేవిధంగా ఉపాధ్యాయుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారని, రాష్ట్రోపాధ్యాయ సంఘానికి వారు చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కెనడీ, జేవీఎస్ ప్రసాద్, వై.శ్యాంబాబు, పి.శ్రీనివాసరావు, సుబ్బారావు, డేవిడ్ రాజు, దిబ్బయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

'మణిపాల్'లో క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ ప్రాంగణంలో మంగళవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నుంచి కోలుకున్న రోగులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ అనేక మందిని ప్రభావితం చేస్తోందని, అయితే ముందుగా గుర్తించడం, అవగాహన పెంపొందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చునని తెలిపారు. మణిపాల్ హాస్పిటల్స్ ఆంకాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 'క్యాన్సర్ చికిత్స చాలా అభివృద్ధి చెందిందని, ఇప్పుడున్న ఆధునిక పరీక్షలు, ప్రత్యేక థెరపీలు, మెరుగైన చికిత్స విధానాలు రోగులకు మంచి ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ధర్మేంద్ర మాట్లాడుతూ 'తొలినాళ్లలో క్యాన్సర్‌ను గుర్తిస్తే ఇది పూర్తిగా నయం అవ్వవచ్చని, అందుకే స్క్రీనింగ్ పరీక్షలు చాలా అవసరమని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ మేము అవగాహన కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ పరీక్షలు, ఉచిత సంప్రదింపులు అందించడానికి కట్టుబడి ఉన్నామని, అత్యాధునిక క్యాన్సర్ చికిత్సను అందించి, రోగులకు ఉత్తమమైన సేవలు అందించడమే మా లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణిపాల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ దినేశ్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీదివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	రమాదేవి దాసరి నాగరాజు దాసరి HL0000000074430	20-జూన్-24 13- జూన్-24 నాటికి రూ.1201176	ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, ప్లాట్ నం.4,5 యొక్క భాగం, విరాట్‌నగర్ కాలనీ పక్కన, సమీప డోర్ నం.1-312, పిడుగురాళ్ల, డి.నం.122/1. కొలత-108 చదరపు గజాలు. హద్దులు: దాసరి వెంకటేష్ పేరిట దాసరి శివభద్రయ్య బహుమతిగా ఇచ్చిన ఆస్తి, దక్షిణం: దాసరి దావేశ్వరరావు ఆస్తి, తూర్పు: బజార్, పడమర: కొలుకులపల్లి పెద కృష్ణయ్య ఆస్తి.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 30-జనవరి-2025

తేదీ: 05.02.2025
ప్రదేశము: గుంటూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.సమతా వాణి మంగళవారం తెలిపారు. మండల అభివృద్ధిపై సమావేశం ఉంటుందని అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఉప్పలపాడు గ్రామానికి చెందిన శ్రీభగవాన్ సత్యసాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అశోక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'భగవంతుడే నా స్నేహితుడు' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన నల్లూరి ప్రత్యూష, తోట ప్రణతి, టీబీవీఎన్ సాయిలకు రూ. 500 నగదు బహుమతి, సర్టిఫికెట్‌ను సేవా సమితి ప్రతినిధులు ఇచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ పోపూరి లక్ష్మీనారాయణ, సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-కాకుమాను: రేటూరు, అప్పాపురం గ్రామాలలో ఏఓ అధికారి కె.కిరణ్మై మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ రబీసీజన్లో పంటలు వేసిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు. వి.ఎ.ఎలు మహేంద్ర, నాయక్, రైతులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న అధికారిని బదిలీ చేయాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని రైతులను అనేక ఇబ్బంది పెడుతున్న ప్రత్యేక అధికారి డి.రవికుమార్‌ను బదిలీ చేయాలని నాగులపాడు సుభిక్ష సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షలు కొల్లా సీతారామయ్య కోరారు. ఈ మేరకు కోపరేటివ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం పంపినట్లు అయన తెలిపారు. మూడేళ్లుగా పంటలు పండక రైతులు రుణాల పాలయ్యారన్నారు. ఫలితంగా సహకార సంఘంలో వ్యవసాయం కోసం తీసుకున్న రుణాలు చెల్లించలేకపోయారని, పంటలు పండకపోయినా మీ తల తాకట్టు పెట్టి రుణాలు చెల్లించవలసిందేనని రైతులను హెచ్చరిక చేస్తున్నారన్నారు. రైతులకు రిజిస్ట్రారు నోటీసులు పంపి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని సీతారామయ్య వినతిపత్రంలో వివరించారు. పంట చేతికి వచ్చిన తరువాత పంట అమ్మి ఋణం చెల్లిస్తామని రైతులు వేడుకొన్న రైతుల మొరను అధికారి ఆలకించటం లేదని, రైతులను మానసికంగా హింస్తున్న ప్రత్యేక అధికారిని బదిలీ చేసి రైతులకు ప్రశాంతత కలిగించాలని సీతారామయ్య కోరారు.

విద్యారంగ సమస్యలకు పరిష్కారాలు : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : విద్యారంగం సమస్యలకు మంత్రి లోకేష్ స్వల్ప వ్యవధిలోనే పరిష్కారాలు చూపిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల 56వ వార్షికోత్సవం జరిగింది. జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 7 నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారని, వీటి ద్వారా యువతకు 4 లక్షలకుపైగా ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు. ఈ సంవత్సరం ఎవరైతే బాగా చదివి మంచి మార్కులు సాధిస్తారో వారికి ప్రతిభ ఉపకార వేతనాలు అందిస్తామని, గోనుగుంట్ల సత్యనారాయణ మెమోరియల్ స్కాలర్ షిప్‌ల కింద మొదటి మూడు బహుమతులు అందిస్తామన్నారు.

భూయజమానుల్ని బెదిరిస్తే కఠిన చర్యలు

పరిశ్రమలు, భూయజమానుల్ని బెదిరించే రోజులు కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లిపోయాయి అని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కియా పరిశ్రమ లాంటి వాటికి వెళ్లి తమకు లంచాలు ఇవ్వమని అడిగితే వైసీపీ పాలనలో నడుస్తుందేమో గానీ తెదేపా పాలనలో నడవదని సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారన్నారు. భవిష్యత్‌లో వినుకొండ మహా నగరంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ స్థిరాస్తి రంగానికి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. మంగళవారం వినుకొండలోని తన కార్యాలయంలో పట్టణానికి చెందిన స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ రంగ ప్రతినిధులతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జీవి తో పాటు కూటమి నేతలు యార్లగడ్డ లెనిన్ కుమార్, కే నాగ శ్రీను, షమీం, పి.అయూబ్ ఖాన్, మానుకొండ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు, విప్లవ వీరుడు ముగ్దుం మొహిద్దీన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఫాసిజానికి వ్యతిరేకంగా, సమసమాజ స్థాపన కోసం క్రియాశీలకంగా ప్రగతి భావాలతో పీడితుల పక్షాన నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ముగ్దుం మొహిద్దీన్ అని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎస్టీయూ కార్యాలయంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం వ్యవస్థాపకులు ముగ్దుం మొహిద్దీన్ జయంతని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు, విప్లవ వీరుడు మొహిద్దీన్ అని , కలాన్ని కత్తి గా మార్చుకున్న ఉద్యమనాయకుడని, ఆయన జీవితమే పోరాటం, పోరాటమే కవిత్వం. అటువంటి మహోన్నత వ్యక్తి యొక్క జీవితం మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఉపాధ్యాయులు తమ బానిస సంకెళ్ళను తెంచుకోవాలని సూచిస్తూ, నాటి నుండి నేటి వరకు రాష్ట్రోపాధ్యాయ సంఘాన్ని విజయ పథం లో నడిపిస్తున్న సంఘ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషలకు మనందరికీ ఆయన జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి వద్లాన జయప్రకాష్, పట్టణ నాయకులు ఇనకొల్లు అంకమ్మ రావు, మురికిపూడి, చినవెంకటస్వామి. కుంభా ఏడుకొండలు, యన్.కాలేషా, సొమ్లనాయక్, హనుమంతునాయక్, అట్లూరీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'సుమేధ'లో సూర్య నమస్కారాల పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక గుంటూరు ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధా హై స్కూల్‌లో రథసప్తమి సందర్భంగా మంగళవారం ఆరోగ్య భారతి ద్వారా సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించారు. 100 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య వక్తగా డాక్టర్ శిరీషా మాట్లాడుతూ సూర్య నమస్కారాలు, యోగాసనాల చేయడం ద్వారా జీవితాంతం ఆరోగ్యంగా జీవించగలమని చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందచేశారు. సుమేధా హై స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య భారతి కార్యకర్తలకు యోగా పుస్తకాలను బహుకరించారు. ఆరోగ్యభారతి కార్యకర్తలు భాస్కర్, సంతోష్, పురంధర్, శేషారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థికి తైక్వాండోలో జాతీయస్థాయి బంగారు పతకం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థిని తైక్వాండోలో జాతీయస్థాయి బంగారు పతకం సాధించిందని వర్సిటీ వీసీ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. మంగళవారం వీసీ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో రెండో సంవత్సరం సీఎస్ఈ చదువుతున్న ఆర్.కళా జ్యోత్స్న తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన 40వ జాతీయ సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024-25లో బంగారు పతకం సాధించిందన్నారు. తమ విద్యార్థిని ఆంధ్రప్రదేశ్ తరుపున అండర్-67 కేజీల సీనియర్ ఉమెన్ కేటగిరీలో బంగారు పతకం కైవసం చేసుకుందని తెలిపారు. ఫైనల్లో కర్ణాటక రాష్ట్రం తరుపున పాల్గొన్న విద్యార్థిని మీద మొదటి రౌండ్‌లో 5-0, రెండో రౌండ్‌లో 8-3 తేడాతో విజయం సాధించిందని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మం గళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబందించిన పలు అభివృద్ధి పనులను వినతిపత్రం రూపంలో ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని మంత్రి నారా లోకేష్ ను కోరారు. ప్రధానంగా రాజధాని అమరావతిలో భాగమయిన గుంటూరులో డ్రైనేజి వ్యవస్థ లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వర్షాకా లంలో ప్రజల కష్టాలు వర్ణనాతీతం అని, గతంలో టీడీపీ హయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థకు శ్రీకారం చుట్టామని అని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దానిని నిర్లక్ష్యం చేసి మిగిలిన పనులను వదిలి వేసిందని, కాబట్టి మిగిలిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను పూర్తి చేయటానికి అవసరమయిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా 2018లో గుంటూరు మిర్చి యార్డ్ ఎదురు బీసీ భవన్ నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం స్థలం కేటాయించినదని, వైసీపీ ఆ పనులను ప్రారంభించకుండా కక్షపూరితంగా వ్యవహరించిం దని, వెంటనే ఈ పనులను ప్రారంభించటానికి అవసరమయిన నిధులు కేటాయించాలని, అదేవిధంగా నార్ల వెంకటేశ్వర ఆడిటోరియం, అంబేద్కర్ భవన్ పనులకు అవసరమయిన నిధులు కేటాయించి, పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి లోకేష్ ను కోరారు. నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవికి హామినిచ్చారు.

5 వేల సీసీ కెమేరాల ఏర్పాట్లు : ఎస్పీ

విశాలాంధ్ర, దుగ్గిరాల : దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా గ్రామంలో సీసీ కెమేరాల ఏర్పాట్లు, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత రైలుపేట, శివాలయం సెంటర్ ప్రధాన కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలు పరిశీలించారు. అదేవిధంగా రేవేంద్రపాడు వంతెన వద్ద ట్రాఫిక్ విషయంపై ఆరా తీశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 31లోపు 5 వేలు సీసీ కెమేరా ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటివరకు 1300 వరకు సీసీ కెమేరాలు ఏర్పాటు మండలంలోని సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ మహిళ మీకోసం వంటివి పెట్టినట్లు, జిల్లాలో శాంతిభద్రతలను కాపాడి ముందుకు వెళ్తున్నామన్నారు. ముఖ్యంగా చెడు వ్యసనాల భారిన పడకుండా, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ముందుకు వెళ్తామన్నారు. పోలీస్ సిబ్బంది కొరత తీర్చేందుకు ఇటీవల కొత్తవారిని తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, 4 వేల మందిని ఎంపికైనట్లు చెప్పారు. సీఐ యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్ రవ్వి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కారంపూడి : వద్లమూడి విజ్ఞాన్ కాలేజీలో జరిగిన రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో బ్రహ్మనాయుడు జెడ్పీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనపరిచారాని హెచ్‌ఎం అనంతశివ మంగళవారం తెలిపారు. జనవరి 31, ఫిబ్రవరి 1న జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14, అండర్ 17 ఖో-ఖో బాలుర విభాగాలలో రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచారన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి ప్రశంస పత్రాలు, మెడల్స్, కప్స్ అందజేశారని హెచ్‌ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, స్వర్ణరాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-దాచేపల్లి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా పోలింగ్ జరిగే ఓటింగ్ కోసం అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. మంగళవారం దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో పప్పుల రత్నం, సిబ్బంది పోలింగు బాక్సులను సిద్ధం చేస్తున్నారు. దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో 865 పట్టభద్రుల ఓట్లు, గ్రామీణ మండలంలో 757 పట్టభద్రుల ఓట్లు కలిసి 1622 ఓట్లు ఉన్నాయి.

కీటక జనిత వ్యాధులపై అప్రమత్తం

విశాలాంధ్ర-తెనాలి : సుల్తానాబాద్, పద్మశాలిపేట పట్టణ ఆరోగ్య కేంద్రముల సమీక్షా సమావేశం మంగళవారం అసిస్టెంట్ మలేరి యా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కీటక జనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కల్పించి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించాలన్నారు.

ఎన్నికల బరిలోకి కందుల వెంకట్రావు

విశాలాంధ్ర- కంచికచర్ల: సాయి సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కందుల వెంకట్రావు కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచారు. పూర్వపు విద్యార్థులు ఈ ప్రాంత పట్టభద్రులు కోరిక మేరకు ఎన్నికల్లో నిలిచానని ఆయన తెలిపారు. తన గెలుపుకు పట్టభద్రులందరూ కృషి చేయాలని కోరారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించానన్నారు. నందిగామ కోచింగ్ సెంటర్, ఐఐటీ జేఈఈ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే కృష్ణ గుంటూరు ప్రాంతాలలో నిరుద్యోగు లైన పట్టభద్రులకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించేందుకు అవిశ్రాంత కృషి చేస్తానని అన్నారు.

8న లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కూచిపూడి: ఉయ్యూరు డివిజన్లోని ఉయ్యూరు శివాలయం వీధిలోనినాగళ్లరాజేశ్వరమ్మ విజ్ఞానకేంద్రంలో ఈనెల 8 మధ్యాహ్నం రెండు గంటలకు కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు మొవ్వ మండలం సీపీఎం కార్యదర్శి శీలం నారాయణరావు మంగళవారం ప్రకటించారు. యువత, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు ఏకష్టం వచ్చినా ప్రజా ఉద్యమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ శాసనమండలిలో ప్రజలందరి తరఫున బలమైన వాణిని వినిపించే నిత్య పోరాట యోధుడు అన్ని వర్గాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావును ఈనెల 27న జరగనున్న కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రులఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు

నూతన దంపతులను ఆశీర్వదించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని యలమర్రు గ్రామ ఉపసర్పంచ్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు సూరపనేని వెంకట సత్యనారాయణ ఏకైక కుమార్తె రిసెప్షన్ వేడుకలు మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్లో సోమవారం రాత్రి జరిగింది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, కృష్ణాజిల్లా నీటి సంఘం ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్ నూతన వధూ వరులను ఆశీర్వదించినట్లు టిడిపి మండల శాఖ అధ్య క్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.

క్యాన్సర్ పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పందన సేవాస మితి అధ్యక్షుడు, డిప్యూటీ గవర్నర్ ఈ.కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ టుగెదర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కోరంగి నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో ముత్యాలంపాడులోని గొట్టిముక్కల సూర్యనారాయణ రాజు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల పూర్తి అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా మార్గాలు, తొలిదశలో గుర్తించడంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. తొలిదశలోనే గుర్తించడం వల్ల చికిత్సతో నయం చేయవచ్చన్నారు. జాగ్రత్తలు తీసుకోవడం మన చేతుల్లోనే ఉందని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, డిప్యూటీ గవర్నర్ గుర్రం ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.షఫీవుల్లా, కె.హేమంత్‌రావు, పి.రాజారావు, క్యాబినెట్ అదనపు కార్యదర్శి డాక్టర్ బ్రహ్మదేశం వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఓఎన్‌జీసీ కాలుష్యం నుంచి ప్రజలను కాపాడండి

విశాలాంధ్ర-బంటుమిల్లి: పర్యావరణ పరిరక్షణ లేని ఓఎన్‌జీసీ సంస్థ నుంచి ప్రజలను కాపాడాలంటూ మండల డిసి చైర్మన్, రైతు నాయకులు బొర్ర కాశీ విశ్వేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా బందరు ఆర్డీఓ కె.స్వాతికి వినతి పత్రం అందజేశారు. ఓఎన్‌జిసి సంస్థ మండల పరిధిలోని గ్రామాలలో ఆయిల్ అన్వేషణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పర్యావరణ వల్ల ప్రజలకు నష్టం వాటిల్లుతుందా అనే అంశంపై మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.స్వాతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బొర్ర కాశీ విశ్వేశ్వరరావు పర్యావరణం పై ప్రజాసమస్యలు వివరించారు. ఓఎన్‌జిసి అధికారులు పర్యావరణ పరిరక్షణపై ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి గ్రామస్తులు ఏమైతే మాకేంటిలే అన్న ధోరణిలో రహదారులను అధ్వాన్నం చేసి కాలుష్య నివారణ లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.

క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే నయం చేయవచ్చు: డా.ప్రియదర్శిని

విశాలాంధ్ర - గుడివాడ : ప్రారంభ దశలోనే గుర్తిస్తే అనేక రకాల క్యాన్సర్‌లను నయం చేయవచ్చని సిటి క్యాన్సర్ సెంటర్, విజయవాడ వైద్యులు డాక్టర్ కే.లక్ష్మి ప్రియదర్శిని అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాల ఉమన్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ ప్రాణాంతక వ్యాధిపై అవగాహన కల్పించారు. శ్రీమతి పర్వతనేని వెంకట అనసూయ దేవి స్మారక ఉపన్యాసానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ వ్యాధిని ముందస్తుగా గుర్తిం చడం ముఖ్యమని తెలిపారు. ప్రతి సంవత్సరం 10 మిలియన్లకు పైగా క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం నివారణ వ్యూహాలను అమలు చేయడం ద్వారా 40శాతం కంటే ఎక్కువ క్యాన్సర్లను నివారించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరీ కె.ఎస్. అప్పారావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల పాలక వర్గ కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ వైస్ ప్రిన్సిపాల్ బి.యస్.యస్ పద్మజ, ఉమన్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ డి. విమల కుమారి, సెక్రటరీ ఎ. దుర్గ భవాని, మహిళ అధ్యాపకులు, విద్యార్థినీలు, పర్వతనేని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్నేహశీలి జిలానికి సినీ స్వర నీరాజనం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి స్నేహశీలి జిలానీకి నీరాజనాలర్పిస్తూ జరిగింది. బివి వీరభద్రరావు, ఎం వెంకటపతి, జ్ఞానకిషోర్ ల నేతృత్వంలో కారుమంచి రాజు పర్యవేక్షించారు. గాయనీ గాయకులుగా చందన, రజని, మల్లీశ్వరి, డేవిడ్ రాజు, జయప్రభు, శ్రీనివాసరావు, జోషి తదితరులు స్నేహమేరా జీవితం,ఈనాటి ఈ హాయి, నిన్న లేని అందమేదో, గోదారి గట్టు మీద రామచిలక, కలగా వచ్చినావు, అందమైన వెన్నెలలోన, చిగురాకుల ఊయలలో వంటి ఆణిముత్యాలయిన పాటలను హృద్యంగా పాడి వినిపించారు. వీరికి కీబోర్డుతో రవిబాబు, ప్యాడ్స్ తో ప్రవీణ్, తబలా తో విజయపాల్ లు నిండుగా, రక్తిగా సహకరించారు. అతిథులుగా పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, మహేశ్వరరావు, ప్రిన్స్, మధుసూదన రావు, సయ్యద్ యాకూబ్, రాయ రాజు ఎడ్విన్ జోసెఫ్ తదితరులు మాట్లాడుతూ విలువలు కలిగిన స్నేహానికి నిలువెత్తు రూపం జిలానీ ఖాన్ అని అన్నారు. అజాతశత్రువని, కళా సేవకుడని, కళా ప్రదర్శన విజయవంతం కావడానికి ఎటువంటి భేషజం లేకుండా అన్ని విధాల చేయూతనందించే అందరివాడు, సన్మిత్రుడు జిలాని ఖాన్ లేకపోవడం దురదృష్టమన్నారు.

కల్లు గీత కార్మికుల విచ్ఛిన్నాన్ని ఎదుర్కోవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో జరుగుతున్న కల్లు గీత కార్మికుల విచ్ఛిన్నాన్ని ఎదుర్కోవాలని అఖిల భారత గౌడ సంఘం చైర్మన్ పేరం శివ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గౌడ,శెట్టి బలిజ,ఈడిగ, శ్రీశైన, యాత, కలాల్, కలారి తదితర కల్లు గీత కార్మిక కుటుంబాలను డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న సూచనల మేరకు 1998 సంవత్సరం లో నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 16 ప్రకారం అందరూ సమానమని గౌడ కులంగా నామకరణం చేశారని గుర్తు చేశారు. నాటి నుంచి ఐక్యంగా ఉన్న గౌడ జాతిని బ్రాందీ షాపుల్లో వాటా అడిగినందుకు తెలుగుదేశం ప్రభుత్వం కుట్రపూరితంగా 10 కులాల పేర్లతో విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పూనుకుందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గౌడ్ లకు 20శాతం మద్యం దుకాణాల్లో వాటా ఇస్తామని చెప్పి నేడు 10శాతం ఇస్తూ మోసం చేసిందన్నారు. కల్లు గీత కార్మిక కుటుంబం లో జన్మించిన ఏ వ్యక్తి అయినా రాష్ట్రంలో ఎక్కడైనా మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గౌతు లచ్చన్న ఆశయ సాధన దిశగా కల్లు గీత కార్మికులను గౌడ కులంగా నే కొనసాగించాలనే డిమాండ్ తో అందరూ ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.అందుకు త్వరలోనే కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని తెలిపారు

ఆటల పోటీలు ప్రారంభం



విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని గోగినేనిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 4 నుండి 6 వరకు అథ్లెటిక్స్ ఆటల పోటీలు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి డి.ఝాన్సీ లక్ష్మి అధ్యక్షతన, హెచ్ఎం తమ్మన వేణు గోపాలరావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సెంట్రల్ జోన్ ఆటల పోటీలలో 126 జట్లు, వివిధ రకాల ఆటల పోటీలలో పాల్గొన్నారన్నారు. 1200 మంది పిల్లలు 200 మంది ఉపాధ్యాయులు ఆటల పోటీలలో పాల్గొన్నారన్నారు. నేటి నుండి అథ్లెటిక్స్ ఆటల పోటీలు ప్రారంభమవుతాయన్నారు. రేపు మధ్యాహ్నానికి మొత్తం అన్ని ఆటలు అథ్లెటిక్స్ అన్ని పూర్తి చేసుకుని, రేపు సాయంత్రానికి అన్ని రకాల ఆటలు అన్ని రకాల అథిలెటిక్స్ లలో గెలుపొందిన విద్యార్థులకు విద్యాశాఖలోని జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారుల చేతుల మీదుగా, దాతలు, ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు తెలియజేశారు.

పెండ్యాలలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-కంచికచర్ల: పెండ్యాల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంట నమోదు అవశ్యకత, సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, విద్యార్థులు, రైతులతో కలిసి మొక్కజొన్న పొలం సందర్శించారు. మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు గౌతమ్,రఘు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-కంచికచర్ల: పరిటాల ఆయుర్వేద హాస్పిటల్ వారి సహకారంతో కంచిక చర్ల శాఖా గ్రంథాలయం నందు ఈ రోజు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ జె.పద్మజ 65 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద మందులు వాడే విధానం గురించి డాక్టర్ రోగులకు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, ఎం.ఎన్.ఓ, ఎం.రాజశేఖర్, యోగ ఇన్‌స్ట్రక్టర్ ఎన్.దీప్తి పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: దోమల నివారణకు పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నూతనంగా రెండు ఫాగింగ్ యంత్రాలను పంచాయతీ కొనుగోలు చేయటం జరిగిందని పంచాయతీ కార్యనిర్వహణాధికారి హరికృష్ణ కుమార్ తెలిపారు. సిబ్బందితో గ్రామంలోని అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయనున్నామని ఆయన వివరించారు.

పీటీఎల్ఏ అభ్యర్థిగా సత్యనారాయణ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తమ సంఘం తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పీటీఏ ల్ఏ(ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్) రాష్ట్ర నాయకుడు బొట్ల శివ సత్యనారాయణ తెలిపారు. యువతకు నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు బకాయిలు, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న విద్యావంతులకు ప్రభుత్వం అందించవలసిన చేయూతపై తమ సంఘం పోరాడుతోందన్నారు. ఈ అంశాలను యువతలోకి తీసుకెళ్లి, ఓట్లు అభ్యర్థించనున్నట్లు ఆయన వివరించారు.

త్రివేణి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 2వ తేదీన విజయవాడ లోని వివేకనంద కాన్సెప్ట్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి వేదిక్ మ్యాథమేటిక్స్ అండ్ అబాకస్ పోటీ పరీక్షల్లో త్రివేణి విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ తెలిపారు.మంగళవారం స్థానిక త్రివేణి పాఠశాలలో బహుమతులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. అబాకస్ సీనియర్ లెవల్-2లో యస్.తరుణ్ ప్రథమ, వేదిక్ మ్యాథమేటిక్స్‌లో కె.యశ్వంత్ ప్రథమ, సి.హెచ్ శ్రీవర్ష ప్రథమ బహుమతులను సాధించారని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

విశాలాంధ్ర
బుధవారం 05 ఫిబ్రవరి । 2025

ప్రార్థనాలయం ప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర-పెదపారుపూడి: నూతన ప్రార్థనాలయం ప్రతిష్ఠ వేడుకలు మండలంలోని యలమర్రు గ్రామంలో న్యూ అపోస్టలికల్ చర్చ్ ఆలయమును ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ దేవరాజు మంగళవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా తిరువూరు మాజీ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పాస్టర్ డేవిడ్ దేవరాజును శాలువాలతో పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. అనంతరం వేల సంఖ్యలో అన్న సమారాధన స్థానిక దైవజనులు కొడాలి శ్యాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడాలి లారెన్ బాబు, కలపాల ప్రేమ్ సాగర్, దొండపాటి రాంబాబు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - గుడివాడ : పొలగాని గణపతిరావు, శ్రీలక్ష్మి దంపతుల పుట్టినరోజు సందర్భంగా పేదలకు, అనార్థులకు పట్టణ టూటౌన్ బిజెపి అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) భోజన వసతి కల్పించారు. మంగళవారం స్థానిక ఆఫీసర్స్‌క్లబ్ వద్ద అన్నదానం నిర్వహించారు. పొలగాని కుటుంబ సభ్యులు, ఆదరణ సేవా సంస్థ అధ్యక్షులు బోనం గోపిక, శ్యామ్, చరణ్, లంకా రాంబాబు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

కొత్త రికార్డు నెలకొల్పిన బీకేసీలోని శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ స్టోర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ)లోని శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ కొత్త గ్యాలక్సీ ఎస్25 సిరీస్ విజయాన్ని ప్రత్యేక కార్యక్రమంతో జరుపుకుంది. ఇందులో డివైజుల ముందస్తు పంపిణీని ప్రారంభించి, ఇక్కడ 700 మందికి పైగా వినియోగదారులకు ఫోన్లు అందజేశారు. ఈ రికార్డ్ డెలివరీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్మార్ట్‌ఫోన్ సిరీస్ యొక్క ప్రీ-ఆర్డర్ల కోసం విపరీతమైన ప్రతిస్పందనను అనుసరిస్తూ, అత్యంత ఆకట్టుకునే అంశంగా నిలిచింది. బీకేసీ స్టోర్ ప్రత్యేకంగా క్యూరేట్ చేసిన అనుభవాలు, నిజ జీవిత దృశ్యాల ద్వారా శామ్‌సంగ్ యొక్క అత్యుత్తమ ప్రీమియం ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. గ్యాలక్సీ ఎస్25 సిరీస్ డివైజులు శామ్‌సంగ్ యొక్క అత్యంత ఆధునిక ఫ్లాగ్‌షిప్ ఎ స్మార్ట్‌ఫోన్‌లు. ఇవి ఇప్పటి వరకు ఎ ట్రూ ఏఐ కంపానియన్ గా రూపొందించబడ్డాయి.

నంబర్ రక్షక్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి, మహా కుంభ్‌లో విడిపోయిన యాత్రికులను తిరిగి కలిపేందుకు వి నంబర్ రక్షక్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎవరూ తమ వారిని కోల్పోయినట్లు, లేదా వారితో సంబంధాలు తెగిపోయినట్లు లేదా వెనుకబడిపోయినట్లు భావించ కుండా చూసుకోవడానికి ఇది తోడ్పడుతుంది. వ్యక్తిగత అత్యవసర సంప్రదింపు నంబర్‌లతో చెక్కబడిన రుద్రాక్ష తులసి బ్రాస్‌లెట్‌లను అందిస్తోంది. స్వామి రామానంద్ ఆచార్య శిబిర్ అఖాడ, సమీప ప్రాంతాలకు సమీపంలో ఉన్న ప్రముఖ ప్రాంతంలో వి నంబర్ రక్షక్ బూత్‌ను ఏర్పాటు చేసింది.
ఈ కార్యక్రమం యాత్రికులు మొబైల్ ఫోన్‌లు లేదా ఇంటర్నెట్ కనెక్టివిటీపై ఆధారపడకుండా తిరిగి కనెక్ట్ అయ్యే నమ్మకమైన మాధ్యమాన్ని కలిగి ఉండటానికి వీలు కల్పిస్తుందని వి చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అవనీష్ ఖోస్లా పేర్కొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక గుణదల లూర్థుమాత పుణ్యక్షేత్రం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : దక్షిణ భారతదేశంలో అతిపెద్ద రెండో కతోలిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదలమాత పుణ్యక్షేత్రం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని శ్రీకాకుళం మేత్రాసనం, భారత మిత్రం సంపాదకులు ఫాదర్ చల్లా డేవిడ్ అన్నారు. లూర్థుమాత మహోత్సవాల నవదిన ప్రార్థనలలో భాగంగా మంగళవారం సాయంత్రం జరిగిన ఐదవ రోజు నవదిన ప్రార్థనలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశమిస్తూ మరియమాత భక్తులచేత మహిమల మాతగా గౌరవించబడుతుందని తెలిపారు. మహోన్నతుడైన యేసుప్రభువును అందించిన మాతృమూర్తి మరియమాత అని చెప్పారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. ఫాదర్ యేలేటి విలియం జయ రాజు స్వామి మాట్లాడుతూ లూర్థుమాత తిరునాళ్లకు నాలుగు రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు వెల్లువలా తరలివచ్చి అమ్మ దీవెనలు పొందుతున్నారని అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వివిధ ఉత్సవ కమిటీలు అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నారని వివరించారు. అంతకు ముందు పుణ్యక్షేత్రం ప్రధాన చర్చి నుండి ముఖ్యఅతిథి ఫాదర్ చెల్లా డేవిడ్, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ జయరాజు స్వామి, ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్‌ఎస్‌సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితర గురువుల దివ్యసత్ప్రసా దంతో భక్తులతో కలిసి కొండపైకి చేరుకున్నారు. అనంతరం లూర్థుమాత స్వరూపం వద్ద "సమిష్టి దివ్యపూజా బలి" సమర్పించారు. కార్యక్రమంలో అకర్ జనరల్ రెవ. మేశపాం గాలియేలు, ఫాదర్ జాన్ పీటర్, పావర్, సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ వర్సిటీపై దుష్ప్రచారం తగదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో రాజకీయాలతో సంబంధం లేని విద్యావేత్తలను వ్యాపారస్తులను కాపాడండి అని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీ నగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోనేరు లక్ష్మయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ గా ప్రస్థానం మొదలుపెట్టి ఇప్పటికి 40 సంవత్సరాలు పైగా అలుపెరుగని కృషితో ఇటుక ఇటుక పేర్చి ఎందరో తల్లిదండ్రులు విద్యార్థుల నమ్మకాలను పొందగలిగారు కాబట్టే ఈరోజు దేశంలోనే ప్రథమ స్థాయిలో ఉన్న ఎ ++ యూనివర్సిటీగా కేఎల్ యూనివర్సిటీ ఉండడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అన్నారు.ఒక యూనివర్సిటీ స్థాయికి రావడం అంటే అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందించడంతోపాటు అగ్రికల్చర్ బీఎస్సీ అలాగే ఎసిఏ లాంటి కామర్స్ కోర్సులను ప్రవేశపెట్టడం మంచి నాణ్యమైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పించడం మానసిక వికాసానికి సంబంధించి అన్ని రకాల శిక్షణ ఇవ్వడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం పచ్చని పచ్చదనంతో కూడిన విశాలమైన ప్రాంగణం ఉంటేనే ఎన్‌ఏసిఏ ++ వస్తుంది గాని కొంతమంది దుష్ప్రచారం చేసినట్లు అవినీతికి అలవాటు పడ్డ అధికారుల నాలుగు ఆప్‌ట్యాబ్స్ బహుమతులు ఇస్తే రాదు అన్నారు.
గౌతమ్ అదానీ మీద లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని సాక్షాత్తు అమెరికా సంస్థల ఆధారాలతో ఇస్తే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేని విధానం అలాంటిది మెట్టు మెట్టు ఎదిగి 2000 మందికి పైగా ఉపాధినిస్తూ ఎందరో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్న ఒక యూనివర్సిటీ మీద ఇంతటి స్థాయిలో దాడి చేయడం వెనుక కుట్రకోణం ఉంది అన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ అంశం మీద బాధ్యతగా దృష్టి పెట్టి కేఎల్ యూనివర్సిటీ యాజమాన్యం మీద అలాగే సంస్థ మీద మీ కూటమి సానుభూతిపరులు దుష్ప్రచారాన్ని ఖండించాలని కోరారు.

చిత్తడి నేలలను రక్షిద్దాం.. జీవవైవిధ్యాన్ని కాపాడుదాం

-డాక్టర్ మామిడి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ రూరల్: జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సత్యనారాయణపురంలోని ఏకేటిపి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన " ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం" మంగళవారం నిర్వహించారు. 1971లో జరిగిన ప్రపంచ దేశాల రాంసర్ ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2న 'ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని నేషనల్ గ్రీన్ కార్ప్స్ సమన్వయ కర్త డాక్టర్ మామిడి శ్రీనివాసరావు తెలిపారు. చిత్తడి నేలలు జీవ వైవిధ్యం, పర్యావరణాన్ని కాపాడడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఎన్నో జీవరాసులకు, మొక్కలకు చిత్తడి నేలలు ఆవాసంగా ఉంటాయని అన్నారు. సాంఘిక శాస్త్ర పాధ్యాయుడు నరసింహారావు మాట్లాడుతూ చిత్తడి నేలలు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నాయని అన్నారు. తెలుగు ఉపాధ్యాయురాలు సంధ్యావాణి మాట్లాడుతూ చిత్తడి నేలలు సముద్ర తీర ప్రాంతంలో మాంగ్రూవ్ మొక్కల పెరుగుదలకు, పక్షుల పెరుగుదలకు తోడ్పడుతున్నాయి . కాబట్టి చిత్తడి నేలలను అందరూ కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,చిత్ర లేఖన పోటీలు, నిర్వహించి, గెలుపొందిన వారికి హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో బహుమతులను అందించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చిత్తడి నేలలను రక్షిద్దాం - జీవవైవిధ్యాన్ని కాపాడుకుందాం విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ, భరతలక్ష్మి ,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నందిగామ టీడీపీలో విభేదాలు లేవు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నందిగామ : టిడిపి కుటుంబంలో ఎలాంటి విభేదాలు లేవని కావాలనే కొందరు దుష్ప్రచారం చేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు మంగళ వారం మున్సిపల్ కౌన్సిల్ సమా వేశంలో చైర్మన్ అభ్యర్థి ఎన్నిక పూర్తయిన తర్వాత ఆమె కార్యాలయం నందు నూతనంగా ఎన్నిక కాబడిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారిని స్థానిక కౌన్సిలర్లు తెదేపా నాయకులతో కలిసి కార్యాలయంలో సన్మానించారు అనంతరం ఆమె మాట్లా డుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కృష్ణకుమారి నీ చైర్మన్గా ఎన్నుకున్నా మని టిడిపిలో అభిప్రాయ భేదాలు ఏమీ లేవని కొందరు కావాలని దుష్ప్ర చారం చేశారని అన్నారు నా అభిప్రాయాలను పార్టీ అధిష్టానానికి వివరిం చానని వారు అన్నీ పరిశీలించి కృష్ణకుమారి పేరును చైర్మన్గా ఎంపిక చేశారని కొందరు కావాలనే మాపై అసత్య ప్రచారం చేశారు అంటూ మండిపడ్డారు. ఓటింగ్ జరగదంటూ వైసీపీ సభ్యులు పడ్డ ఆనందం ఆవిరి అయిందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలని కూటమి అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పని చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునిగా గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వర రావు రాష్ట్ర పార్టీ నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల నందిగామ నియోజక వర్గ పరిశీలకులు రావి వెంకటేశ్వర రావు, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

గుండెపోటుతో మాజీ ఎంపీటీసీ మృతి

విశాలాంధ్ర-గంపల గూడెం: మండలంలోని అమ్మిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన చిట్టి బొమ్మ మాణిక్యం (45) గుండెపోటుతో మంగళవారం ఉదయం స్వగృహంలో మృతి చెందారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో తనకు గుండెల్లో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలియజేయగా వైద్య సేవ చేయడం జరిగిందని ,ఏడు గంటల సమయంలో గుండెనొప్పి రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు .ఆమెకు భర్త ,ఇద్దరు కుమార్తెలు ,ఒకకుమారు డు ఉన్నారు .భర్త ఆయన చిట్టి బొమ్మ .వెంకటేశ్వరరావు గత వైసిపి ప్రభుత్వం లో తిరువూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. ఆమె గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అమ్మిరెడ్డిగూడెం ఎంపీటీసీగా పని చేశారు. చిట్టి బొమ్మ మాణిక్యం కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

ఉపాధ్యాయుల ప్రతిష్ఠ పెంచిన డీపీఆర్‌టీయూ

విశాలాంధ్ర-గంపల గూడెం : గంపల గూడెం , తిరువూరు, ఏ కొండూరు మండల శాఖల ఆధ్వర్యంలో నేడు గంపలగూడెంలో జరిగిన డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ అనుబంధ విద్యా సామాజిక సేవా విభాగం ఉపాధ్యాయ సేవాదళ్‌కు భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీషా ఉత్తమ సేవా పురస్కా రాన్ని ప్రకటించడం, 5 సార్లు ఉత్తమ సేవా పురస్కారం పొందడం ఉపాధ్యాయ సమాజానికి గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయ సేవాదళ్ జిల్లా కన్వీనర్ అచ్చెన శ్రీనివాసరావు దశాబ్ద కాలంగా అందించిన సేవలను గుర్తించి ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బూరుగు. జమలయ్య, ఎన్ టి ర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దగమళ్ళ. నాగరాజు,,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ట్రై సైకిళ్లను అందించాలి: బుద్దె రాజా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని పారిశుధ్య కార్మికులకు అందించాల్సిన ట్రై సైకిళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నాయని, సరిపడా ట్రై సైకిళ్లను తక్షణం అందించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా డిమాండ్ చేశారు. స్థానిక రాజరాజేశ్వరిపేట 56వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన కార్నర్ మీటింగులో ఆయన పాల్గొని మాట్లాడారు. నగరంలో పారిశుధ్య కార్మికులు సేకరిస్తున్న చెత్త రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. కానీ వాటి సేకరణకు అవసరమైన ట్రై సైకిళ్లు మాత్రం చాలా తక్కువగా ఉండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారన్నారు. గత వరదల కారణంగా చాలావరకు ఉన్న సైకిళ్ళు పాడైపోయాయని, వాటిని సొంత డబ్బులు వేసుకొని రిపేర్లు చేయించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆటల్లోనూ రాణించాలి: సీఐ

విశాలాంధ్ర-గన్నవరం: విద్యతోపాటు ఆటలు, పాటలు వంటివి నేర్పించడం వల్ల విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని సి.ఐ. బివి శివప్రసాద్ సూచించారు. స్థానిక శ్రీ ప్రజ్ఞ స్కూల్‌లో మొదటి వార్షికోత్సవ కార్యక్రమం చైర్మెన్ సూరి పవన్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొని సి ఐ శివప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు చదువు ఒక్కటే కాదని ఆటలు, పాటలు, ఇతర వాటి పట్ల అవగాహనా కల్పించాలని సూచిస్తూ, ఆరకంగా నేర్చుకున్న వారు ఎందరో ఉన్నారంటు తెలియజేసారు. చిన్నారులు చేసిన నృత్యలు ఆకట్టుకున్నాయి విద్యార్థులులకు ఆటలతో ప్రథమ స్థ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, విశ్రాంత ప్రిన్సిపాల్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన కల్పించాలి: సీపీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: క్యాన్సర్ పై అవగాహన కల్పించాలని పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజ శేఖరబాబు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మణిపాల్ హాస్పిటల్స్ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖరబాబు మాట్లాడుతూ మణిపాల్ హాస్పటల్స్ వారికి అభినందనలు తెలియజేశారు. క్యాన్సర్ అనేక మందిని ప్రభావితం చేస్తోందని, క్యాన్సర్ పై అవగాహన పెంపొందించుకుని ముందుగా గుర్తిస్తే సకాలంలోనే వైద్యం అందించి ప్రాణాలు రక్షించవచ్చన్నారు. సమాజానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. యునైటెడ్ బై యానిక్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమం క్యాన్సర్ వ్యతిరేక పోరాటంలో సమాజం ఏకతాటిపై రావాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందన్నారు. క్యాన్సర్ పై అవగాహన పెంచడం, తొందరగా గుర్తించి చికిత్స అందించడం ఆధునాతన చికిత్సా విధానాలను ప్రోత్సహించడం వంటి విషయాలపై ప్రజలకు అవగాహనా కల్పించడమే లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్, మణిపాల్ హాస్పటల్స్ నిర్వాహకులు, ప్రముఖ అంకాలజీ నిపుణులు, క్యాన్సర్ నుంచి కొలుకున్న రోగులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : మున్సిపల్ పరిధిలోని 24వ డివిజన్ పాత రామన్న పేటలో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజుతో కలిసి మంగళవారం పర్యటించి నగరంలో ఇంటింటికి వెళ్లి మున్సిపల్ సిబ్బంది తడి-పొడి చెత్తను సేకరిస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. కొన్ని చోట్ల తడి, పొడి చెత్తను ఒకే డస్ట్‌బిన్‌లో వేయడాన్ని చూసి మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది గృహాల నుంచి తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వ్యర్థాల నిర్వహణ విషయంలో క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. వార్డు సచివాలయం యూనిట్‌గా సిబ్బంది ప్రజలకు చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలని, మనిషి ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు వీలు కల్పించే స్వచ్ఛత ప్రాధాన్యాన్ని తెలియజెప్పాలని ఆదేశించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా చేసిన ఏర్పాట్లు కూడా మంచి ఫితాలిస్తున్నాయని, ఇదే పర్యవేక్షణను ముమ్ముందు కూడా కొనసాగించాలన్నారు. హాట్ స్పాట్‌ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణఆంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా తడి-పొడి చెత్తను పారిశుధ్య సిబ్బంది వేర్వేరుగా సేకరించాల్సిందేనని ఆదేశించారు. 45వ డివిజన్ సబ్‌జైల్ వెనుక భాగంలో వర్షాకాలంలో డ్రైన్ ముంపునకు గురవుతున్న నేపథ్యంలో డ్రైన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

తైక్వాండోలో 46పతకాలు కైవసం

విశాలాంధ్ర-విజయవాడ: గడిసిన జనవరి 28 నుంచి 30వ తేదీ వరకు హైదరాబాద్ లో జరిగిన జాతీయస్థాయి క్యాడెట్ అండర్ 14 మరియు సీనియర్ విభాగాల్లో జరిగిన తైక్వాండో పోటీల్లో జిల్లాలోని అంకమ్మరావు తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందిన 25 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో మొత్తం 16 రాష్ట్రాల నుండి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో జిల్లాకు చెందిన 25 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో జరిగిన తైక్వాండో పోటీల్లో పాల్గొని మొత్తం 46 పతకాలను గెలుచుకున్నారు. వీటిలో 19 బంగారు పతకాలు, 16 వెండి, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. అకాడమీ కోచ్ మలిశెట్టి అంకమ్మరావు, పసుపులేటి గౌరీశంకర్ పతకాలు గెలుపొందిన క్రీడాకారులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశను మంగళవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. పతకాలు సాధించిన చిన్నారులను ఆయన అభినందించారు. మరింత కష్టపడి శిక్షణ తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అకాడమీ కోచ్ మలిశెట్టి అంకమ్మరావును కలెక్టర్ లక్ష్మీశ ప్రత్యేకంగా అభినందించారు.

ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కృష్ణాజిల్లా మచిలీపట్నం లోని టిడిపి కార్యాలయంలో కూటమి అభ్యర్థుల సమావేశం మంగళవారం జరిగింది. ఇన్చార్జ్ మంత్రి మరియు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, ఉమ్మడి గుంటూరు, కృష్ణ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి ఆలపాటి రాజు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, గత ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పడానికి అన్ని వర్గాల ప్రజలందరూ ఏకమై వైసీపీని ఓడించామని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు, ఉద్యోగులకు, రైతులకు, విద్యార్థులకు, కార్మికులకు అన్యాయం చేసిందని, అభివృద్ధి సంక్షేమం అందించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ద్వారానే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, రాష్ట్ర రాజధాని అభివృద్ధి చెందాలన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, రానున్న టీచర్స్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిత్వాన్ని బలపరచి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, ఎమ్మెల్యేలు వెనిగళ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్లు, కొమ్మారెడ్డి పట్టాభిరాం, మర్రి రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గుడివాడను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : రాబోవు ఐదేళ్లలో గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీ యిచ్చారు. మంగళవారం స్థానిక విజయవాడ రోడ్డులోని సాయి నగర్‌లో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే రాముకు వివరించారు. కాలనీ ఏర్పడి 35 ఏళ్లు గడిచిన నేటివరకు రోడ్లు వెయ్యలేదని, వీధిదీపాలు సరిగ్గా పనిచేయడం లేదని స్థానికులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము సాయి నగర్ కాలనీలోని వీధిలైట్లను మరమత్తులు చెయ్యాలని ఆదేశించారు. వచ్చే జూలైలోపు కాలనీలో ప్రధాన రహదారి నిర్మాణ సమస్యను పరిష్కరిస్తానంటూ స్థానికులకు ఎమ్మెల్యే రాము హామీ యిచ్చారు. అనంతరం చెంచుపేట, రైలు పేట ఏరియాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో స్థానిక టిడిపి నాయకులు పైడిముక్కల వంశీ, నీరుడు సురేష్, అమీర్ భాషా, మీరావలి, నాని, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో దర్శకుడు అమ్మ రాజశేఖర్ సందడి

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకుడు అమ్మ రాజశేఖర్ సందడి చేశారు. తాను దర్శకత్వం వహించిన తల చిత్రం తెలుగు, తమిళ ఇండస్ట్రీలో సంచలనాలు సృష్టించనుందని దర్శకుడు అమ్మ రాజశేఖర్ తెలిపారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈనెల 14వ తేదీన ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నామని ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. బందర్ రోడ్డు లోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ తన కుమారుడు రాగిన్ రాజ్‌ను హీరోగా పరిచయం చేస్తూ తల అనే చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ చిత్రం కోసం రెండేళ్ల పాటు కుటుంబమంతా కష్టపడినట్లు తెలిపారు. ఈ చిత్రం ద్వారా తెలుగు, తమిళ ఇండస్ట్రీలో అమ్మ రాజశేఖర్ కచ్చితంగా కం బ్యాక్ ఇస్తారని ఆయన ప్రేక్షకులకు తెలియజేశారు. ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయని, హీరో హీరోయిన్స్ మధ్య వచ్చే ప్రేమ రొమాంటిక్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చెప్పారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడుగా కూడా పని చేశారని వివరించారు.

అనంతరం హీరో రాగిన్ రాజ్ మాట్లాడుతూ తన తండ్రి డైరెక్షన్లో హీరోగా వెండితెరకు పరిచయం అవడం సంతోషంగా ఉందని ఈ చిత్రంలో నా క్యారెక్టర్ యువతను విశేషంగా ఆకట్టుకుంటుందని ఆయన చెప్పారు. యాక్షన్స్ అన్ని వేషాలు హాలీవుడ్ మాదిరిగా ఉంటాయని ప్రేమ రొమాంటిక్ సన్నివేశాలు యువతను అలరిస్తాయని వివరించారు. అనంతరం హీరోయిన్ నోరా ఎస్తేర్ మాట్లాడుతూ దర్శకుడు అమ్మ రాజశేఖర్ చెప్పిన కథ నచ్చి ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించినట్లు చెప్పారు. చిత్రంలో తన క్యారెక్టర్ ప్రేక్షకులకు గుర్తుండిపోయే విధంగా ఉంటుందన్నారు.

అనంతరం ఎగ్జిక్యూటివ్ నిర్మాత రాధ రాజశేఖర్ మాట్లాడుతూ దీప ఆర్ట్స్ పథకంపై ఈనెల 14వ తేదీన చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఇండస్ట్రీలో తన భర్త అమ్మ రాజశేఖర్ పనైపోయింది ఇక సినిమాలు చేయడం కష్టమని చాలా మంది భావించారని తల చిత్రంతో అమ్మ రాజశేఖర్ కం బ్యాక్ ఇస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

LOSS OF PASSPORT

I, SHABANA PARVEEN D/o. PATHAN ZAFRULLA KHAN, Residing at D.No. 18-243, Rekula Maseed Street, Kanuru, Krishna District, Andhra Pradesh - 520007. I lost my original Passport No: K2551759, File No. HYDA30594211 on 09/12/2024 while I was traveling from Vijayawada to Hyderabad by train, my Passport was lost it and inspite of my best efforts, I am unable to trace it is lost beyond recovery. If anybody finds it, please inform me.

CHANGE OF SURNAME

I Venkata Durga Naga Malleswari Buddana (Old Name) W/o Siva Kishore Hanuman Buddana R/O D.No:45-11/3-15/17B, Dusanapudi Suryanarayana Street, Currency Nagar, NTR District-520008. Hence i have changed my surname to PAGADALA from BUDDANA. Here after my name is known as PAGADALA VENKATA DURGA NAGAMALLESWARI (New Name)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA
ACP/Dispute. No. 140 of 2023

Between:
PAVITRA CHIT FUND PVT.LTD. Vijayawada, rep. by It's Foreman & Managing Director Chigurupati Nageswara Rao
... DISPUTANT
AND
Boddu Vinosh and others
... OPPONENTS

To,
1) **Boddu Vinosh**, Son of Ananda Kumar, Resident of D.No.69-04-136, Ambedkar Nagar, Patamata, Vijayawada-10. **(OPPONENT No. 1)**
2) **Jeldi Venkateswara Rao**, Son of Rattaiah, Resident of D.No. 68-4-13, Ambedkar Nagar, Patamata, Vijayawada-10. **(OPPONENT No. 3)**
3) **Inturi Suresh**, son of Rosaiah, Resident of D.No. 28-109/16, FF-1, Sai Balaji Residency, Sai Nagar, Putta Road, Ramalingeswara Nagar, Vijayawada. **... (OPPONENT No. 4)**
... (Opponents No.1, 3 AND 4)

Please take Notice that the above Claim petition had filed for Recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **07-02-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the **Claim on 07-02-2025 at 10-30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Deputy Registrar of Chits, Vijayawada)
Date of Adjournment : 07-02-2025

A. Prasoon Kumar, Advocate, 5-449/3, Sri Ramachandra Nilayam Yanamalakuduru, Vijayawada-7

విశాలాంధ్ర

ఆలపాటిని గెలిపించుకుందాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బంటుమిల్లి: సమష్టి కృషితో పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం బంటుమిల్లి గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు కార్యదర్శులు, యూనిట్,క్లస్టర్ ఇన్చార్జీలతో ఆత్మీయ సమావేశాన్ని కాగిత నిర్వహించారు. ఈ సమావేశంలో పెడన నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు గొట్టువుక్కల రఘురామరాజు మాట్లడుతూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మంచి మెజారిటీ సాధించేలా పెడన నియోజకవర్గ పరిధిలోని నాయకత్వం బాధ్యత వహించాలని కోరారు. ఆయనను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు కార్యదర్శులు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జీలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నియమాలు పాటించాలి

విశాలాంధ్ర - కృత్తివెన్ను: రోడ్డు పై ప్రయాణం చేసే సమయంలో ఖచ్చితంగా రోడ్డు నియమాలను పాటించా లని ఎస్సై పైడిబాబు వాహన దారులకు సూచించారు. మంగళవారం ఆయన గరిశపూడి గ్రామం, అండర్ టన్నెల్ వద్ద 216 జాతీయ రహదారిపై వాహన దారుల కు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే జాతీయ రహదారిపై వాహనాన్ని నడిపే సమయంలో అత్యంత అప్రమత్తతో ఉండాలని అన్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలను, వ్యక్తులను గమనించాలని సూచిం చారు. పెద్ద వాహనాలు నడిపేవారు కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత వారోత్స వాల్లో భాగంగా జిల్లా పోలీసు ఉన్న అధికారులు ఆదేశాలతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారుల ప్రదర్శన భేష్: శాప్ ఛైర్మన్

విజయవాడ స్పోర్ట్స్ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరుగుతున్న 38వ జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఏపీ బ్యాడ్మింటన్, కెనాయ్ స్లాలమ్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం హర్షించదగ్గ విషయమని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. పురుషుల బ్యాడ్మింటన్, కెనాయ్ స్లాలమ్ సీ1 మహిళా విభాగంలో ఏపీకి బ్రాంజ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులకు ఫోన్ చేసి సోమవారం ఆయన అభినందించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాజమండ్రికి చెందిన కర్రి సాయిపవన్, నెల్లూరుకు చెందిన షేక్ గౌస్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను, ఏలూరుకు చెందిన కెనాయ్ క్రీడాకారిణి దొడ్డి చేతన భగవతిని ఆయన అభినందించారు. క్రీడల్లో రాష్ట్ర కీర్తిప్రతిష్టలను దేశవ్యాప్తంగా ఇనుమడింపజేశారని, వారు సాధించిన విజయాలు రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని క్రీడాకారులకు ఆయన హామీ ఇచ్చారు.

రెవెన్యూ సదస్సులు రైతులకు భరోసా: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా 33 రోజుల పాటు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 3,111 పిటిషన్లు రాగా 3,015 అర్జీల పరిష్కారం 96శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం సీసీఎల్ఏ జి.జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెవెన్యూ సదస్సుల పిటిషన్ల పరిష్కారం, పీజీఆర్ఎస్-రెవెన్యూ అర్జీల పరిష్కార పురోగతి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి హాజరయ్యారు. జిల్లాలో అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీ అందుకున్నప్పుడే క్షుణ్నంగా పరిశీలించి అధికారులతో నేరుగా లేదా వర్చువల్‌గా మాట్లాడి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు వివిధ శాఖల అధికారుల పటిష్ట సమన్వయం, సమర్థవంతమైన ఆడిటింగ్ వంటి చర్యలు అర్జీల పరిష్కారంలో జిల్లాను మెరుగైన స్థానంలో నిలుపుతున్నట్లు వివరించారు. నోడల్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్)కు సంబంధించి 105 అర్జీలు నమోదు కాగా ఇప్పటికే 102 అర్జీలను పరిష్కరించినట్లు వెల్లడించారు. అదేవిధంగా రీసర్వేకు సంబంధించి 148 గ్రీవెన్స్‌కు గాను 137 అర్జీల పరిష్కారం పూర్తయినట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల అసైన్ మెంట్‌కు సంబంధించి 8 గ్రీవెన్సులు రిజిస్టర్ కాగా ఏడింటిని పరిష్కరించామన్నారు. ఇంటి స్థలాల అసైన్‌మెంట్‌కు సంబంధించి 272 గ్రీవెన్సులు రిజిస్టర్ కాగా 269 అర్జీలను పరిష్కరించినట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ,వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సూర్యభగవానుని దీవెనలు ప్రజలపై ఉండాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : సూర్య భగవానుని దీవెనలతో ప్రజలందరూ సౌభాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. మంగళవారం శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో రథసప్తమి పర్వదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రవాసాంధ్రుడు భక్తుడు యేలిసెట్టి జగన్ సహకారంతో దేవస్థానం ప్రాంగణంలో విశేష హోమ పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా చండీ హోమ పూజలు ముగిసిన అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమగుండం లో పూర్ణాహుతిని సమర్పించారు. రథసప్తమి వేడుకల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ), జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, తహశీల్దార్ రామకో టేశ్వరరావు,బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, పేద పండితులు భైరవభట్ల విజయకుమార్, రాజేశ్వర శాస్త్రి, దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, కూటమి నాయకులు, భక్తులు, పట్టణ పురోహిత సంఘ పెద్దలు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌గా మండవ కృష్ణ కుమారి

విశాలాంధ్ర-నందిగామ: గత రెండు రోజులుగా ఎంతో ఉత్కంఠంగా ఎదు ర్కొన్న నందిగామ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సూచనల మేరకు పార్టీ అధిష్ఠానం బీఫామ్ జారీ చేసినట్లుగా దాని ద్వారా నందిగామ పదో వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన మండవ కృష్ణ కుమారిని చైర్మన్ అభ్యర్థి గా ప్రకటించన నేపథ్యంలో కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫీషియల్ మెంబర్‌గా ఉన్న తంగిరాల సౌమ్యతో పాటు మొత్తం 15 మంది కూటమి కౌన్సిలర్స్ బలపరిచారు.దాంతో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ గా మండవ కృష్ణకుమారి ఎన్నికను ధ్రువీకరించి ఎన్నికల అధికారిగా ఉన్న నందిగామ ఆర్డీవో కే బాలకృష్ణ ఆమెకు డిక్లరేషన్ పత్రాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో అందజేశారు అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో ఎక్స్ అఫీషియల్ మెంబర్ గా ఉన్న తంగిరాల సౌమ్యతో కలిసి మొత్తం 15 మంది కౌన్సిలర్లు మండవ కృష్ణకుమారికి మద్దతు పలికారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నలుగురు కౌన్సిలర్లు ఉండగా ఓర్సు శ్రీలక్ష్మి నీ వైసిపి కౌన్సిలర్లు ముగ్గురు బలపరిచారు. ఓర్సు శ్రీలక్ష్మి తటస్థంగా ఉన్నారని ఎన్నికల అధికారి ప్రకటించారు అధికారికంగా కూటమి సభ్యులు 15 మంది మద్దతు పలకడం తో మండవ కృష్ణ కుమారిని చైర్మన్ గా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూటమి కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వ రమణబాబు తదితరులు పాల్గొన్నారు

పోలీసులకు హెల్త్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పోలీస్ సిబ్బందికి హెల్త్ కార్డులను విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అందజేశారు. 1991 బ్యాచ్‌కి చెందిన ఎస్సైలు(ప్రస్తుత డీఎస్పీలు)ల ఆధ్వర్యంలో 25 ప్రముఖ హాస్పటల్స్, 100 మంది ప్రముఖ డాక్టర్ల సహకారంతో పోలీస్ సిబ్బందికి హెల్త్ కార్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ రాజశేఖరబాబు మాట్లాడుతూ పోలీస్ కుటుంబ సభ్యులకు ఫ్రీ కన్సల్టేన్సీ, వారికి చికిత్స పరంగా అయ్యే ఖర్చులో 20శాతం నుంచి 30 శాతం వరకు తగ్గింపు ఇచ్చేలా ముందుక రావడం అనేది చాలా సంతోషమన్నారు. సహకరించిన ప్రముఖ వైద్యులకు సీపీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పోలీస్ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డాక్టర్లకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేయడంలో కీలకంగా వ్యవహరించిన 1991 బ్యాచ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో పోలీస్ పాత్ర చాలా కీలకమైందన్నారు. శాంతి భద్రతలను కాపాడంలో పోలీస్ కీలకంగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు గౌతమిషాలి, కేజీవీ.సరిత, ట్రైనీ ఐపీఎస్ మనీషా, 1991 బ్యాచ్ అధికారులు పీవీ.మారుతిరావు, దామోదరరావు, ఏఆర్.కోటేశ్వరరావు, రతన్‌రాజు, మెహర్‌బాబు, సత్యానందం, దుర్గారావు, మురళీధర్, వంశీధర్‌గౌడ్, ధర్మేంద్ర, రాజీవ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అమలుపరచాలి

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 27న జరగనున్న కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికల సందర్భంగా జనవరి 29 నుంచి అమలులోనున్న ఎన్నికలనియమావళితో గ్రామాలలో ఏ విధమైన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, అభివృద్ధి పనులు నిర్వహించరాదని మంగళవారం జరిగిన సర్వ సభ్య సమావేశానికి హాజరైన అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఈ నిబంధనలను మండలపరిషత్ అధికారిణి జే. విమాదేవి సభాముఖంగా తెలిపారు. గ్రామాలలో రోజువారి నిర్వహించే పనులకు మాత్రమే అనుమతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన అధికారులు ఏజెండాలోని తమ శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్శిటీ మహిళా హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): కృష్ణా యూనివర్శిటీ అంతర్ కళాశాలల మహిళల హ్యాండ్ బాల్ పోటీలు సోమవారం స్థానిక కేబీఎన్ కళాశాలలో ప్రారంభమయ్యాయి. నాకౌట్ కం లీగ్ పద్ధతిలో నిర్వహించే ఈ పోటీలలో ఆంధ్ర లయోలా కళాశాల (విజయవాడ), సిద్ధార్థ మహిళా కళాశాల (విజయవాడ), డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల (మైలవరం), పద్మావతి హిందూ మహిళా కళాశాల (మచిలీపట్నం), కెబిఎన్ కళాశాల (విజయవాడ) జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ఉత్తమ క్రీడాకారిణిలను యూనివర్సిటీ జట్టుగా ఎంపిక చేసి త్వరలో తమిళనాడులో జరగబోయే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల స్త్రీల హ్యాండ్ బాల్ పోటీలకు పంపిస్తారు. పోటీలను ఎస్ కే పి వి హిందూ హై స్కూల్స్ కమిటీ ప్రెసిడెంట్ టి.శేషయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి శ్రీనివాస్, హిందూ హై స్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. యూనివర్సిటీ సెలక్షన్ కమిటీ మెంబర్ మేజర్ మన్నే స్వామి, కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావు పాల్గొన్నారు.

జాతీయ క్రీడలకు టెక్నికల్ అఫీషియల్‌గా భూధోటి శివరాం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఉత్తరాఖండ్ వేదికగా జరుగుతున్న జాతీయ క్రీడలకు విజయవాడ నగరానికి చెందిన భూధోటి శివరాం ఎంపికయ్యారు. ఇప్పటివరకు రాష్ట్రం తరఫునుంచి జాతీయ క్రీడలకు టెక్నికల్ అఫీషియల్ గా ఏడుసార్లు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎనిమిదేళ్ల కాలంలో పలువురు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేశారు.

రసాయన శాస్త్రంలో జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్రం(కెమిస్ట్రీ) విభాగం ఆధ్వర్యంలో యూజీసీ సహకారంతో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎం.సుబ్బారావు తెలిపారు. రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ కెమికల్ సైన్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అనే అంశంపై మార్చి 3, 4 తేదీలలో సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సదస్సు బ్రోచర్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ సదస్సుకు పరిశోధన పత్రాలు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, ఓఎస్డీ ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్, సదస్సు కన్వీనర్ ఆచార్య డి.రామచంద్రన్, విభాగం అధ్యాపకులు డాక్టర్ బాలమురళీ కృష్ణ, డాక్టర్ భరత్, డాక్టర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ ప్రకాష్, ఆయుష్మాన్ భారత్ పథకం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం గురించి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి.శాంత కుమారి, డాక్టర్ ఎం.అనూష, సిహెచ్ఓ సి.గురుకుమార్, శెట్టి బాలస్వామి, కె.శ్రీనివాసరావు, రమాదేవి, వైద్య మిత్ర కందుల సూర్యనారాయణ, ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వికీపీడియాతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో డిగ్రీ విద్యార్థులు వికీపీడియాపై అవగాహన, స్థాయి పెంచుకోగలిగితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు హెచ్చుగా ఉంటాయని వికీపీడియా ప్రాజెక్ట్ టీం ప్రోగ్రాం మేనేజర్ కృపాల్ కౌశిక్(హైదరాబాద్) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాల(స్వయం పాలిత) తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో వికీపీడియాపై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రకాశనం చేసి ముఖ్య వక్తగా పాల్గొన్న కృపాల్ కౌశిక్ మాట్లాడుతూ 2001 సంవత్సరంలో అమెరికాకు చెందిన జిమ్మీ వేల్స్, లారీ సాంగర్ వికీపీడియాను కనుగొనడం ద్వారా నేడు ప్రపంచవ్యాప్తంగా 350 భాషల ద్వారా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు సంబంధించిన సమస్త విజ్ఞానం గురించి కొట్లాది మంది తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ఎన్సైక్లోపీడియా అని పిలవబడే వికీపీడియా నిలదొక్కుకోవడానికి గూగుల్, యాపిల్ మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు సహకరిస్తున్నాయని చెప్పారు.ˉవ.జఱఎఅజూవఎఱ.శీతీస్త్ర అనే లింకు ద్వారా తెలుగు వికీపీడియాలోనికి ప్రవేశించి తెలుగు భాష, సంస్కృతులు, భౌగోళిక స్వరూపాల గురించి అధ్యయనం చేయవచ్చునని వివరించారు. తెలుగు వికీపీడియా రచయిత యర్రా రామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వికీపీడియా శిక్షణ అందజేశారు. అనంతరం విద్యార్థినిలకు సర్టిఫికెట్స్ అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జోస్నకుమారి అధ్యక్షత వహించిన సభలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ వాసిరెడ్డి భవాని, డాక్టర్ దివిజా దేవి, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, డాక్టర్ డి.ధాత్రికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఫైన్ ఆర్ట్స్ విభాగాన్ని సందర్శించిన తేజస్విని

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ తేజస్విని పొడపాటి మంగళవారం సందర్శించారు. విభాగంలో అధ్యాపకులను, విద్యార్థులను కలిసి ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిత్రీకరించిన చిత్రాలను తిలకించి వారిలో ఉన్న సృజనాత్మకతను అభినందించారు. ఈ రోజుల్లో కంప్యూటర్ నేర్చుకోవడం ఎంతో సులభతరమని కానీ ఇటువంటి చిత్రాలను గీయడం ఎంతో కష్టసాధ్యమని పేర్కొన్నారు. చిత్రాలు గీయటం దేవుడు ఇచ్చిన వరమని గుర్తుచేశారు. ఈ అవకాశం పొందిన విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో అదృష్టవంతులుగా ఆమె కొనియాడారు. భవిష్యత్తులో జాతీయస్థాయి చిత్రకళ సంత మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని అందులో యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్‌వీ కృష్ణారావు, దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్

ఆచార్య ఎం.సురేష్ కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి.దేవ కాంత్, అధ్యాపకులు బి.జాన్ రత్నబాబు, శేఖర్ బాబు, సీఎస్ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎంవీ రమణ, వై.రాధాకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బత్తుల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్ డాక్టర్ జె.ప్రమీలా సెల్వరాజ్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పెదకాకాని : బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్, రెండో శనివారం ఉపవాస ప్రార్థన నిర్వాహకులు డాక్టర్ జె.ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన కార్యక్రమము దేవునికి మహిమార్థముగా జరిగింది. సోమవారం ఆమె మృతిచెందారు. దైవ యాజకులు, భక్తులు, అభిమానులు, కుటుంబ సభ్యులు సమక్షంలో మంగళవారం కాకాని స్వస్థిశాలలో డాక్టర్ జె.ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన కార్యక్రమం జరిగింది. సోమవారం రాత్రి సమయంలో ఆమె పార్థివదేహాన్ని కాకాని స్వస్థిశాలకు తీసుకువచ్చారు. విరామం లేకుండా మంగళవారం ఉదయం 10 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పెద్దసంఖ్యలో యాజకులు, సేవకులు, భక్తులు, ప్రమీలమ్మతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సత్సంబంధం ఉన్న ప్రతిఒక్కరూ హాజరై ఆమె పార్థీవదేహానికి ఘన నివాళులర్పించారు. డాక్టర్ జె.ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన ప్రార్థన కార్యక్రమానికి హాజరైన భక్తులను ఉద్దేశించి బైబిల్ మిషన్ అధ్యక్షులు, పెదకాకాని స్వస్తిశాల నిర్వాహకులు రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ మాట్లాడారు. ప్రతిఒక్కరూ ప్రభువు నందు నిజమైన నిరీక్షణ కలిగి ఉండాలని సూచించారు. చనిపోయినవారు మళ్లీ బ్రతుకుతారని యెహోవా వాగ్దానం చేశారని వివరించారు. అదే పునరుత్థాన నిరీక్షణ అన్నారు. ప్రమీలా సెల్వరాజ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్ అబ్రహం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేలు తదితరులు ప్రమీలా సెల్వరాజ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

గ్రామాలలో చెత్త నుంచి సంపద సృష్టించాలి : ఈవోఆర్డీ ప్రసాద్

విశాలాంధ్ర-నకరికల్లు: గ్రామాలలోని సంపద తయారు కేంద్రముల(ఎస్‌డబ్ల్యుపిసి) షెడ్‌ల వద్ద వున్న చెత్త నుండి సంపద సృష్టించాలని ఈఓఆర్‌డి కెవి. ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీడీవో జి. కాశయ్య సూచనలను అనుసరించి మండలంలోని దేచవరం, రూపెనగుంట్ల, తురకపాలెం గ్రామాల్లో ని షెడ్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు ఇచ్చారు. ఈనెల 15వ తేదీ లోపు మండలము లో ఉన్న అన్ని షెడ్డుల నుండి వర్మి కంపోస్ట్ ఎరువును తయారు చేయటం ప్రారంభించాలని ఆయన సూచించారు. కార్యదర్శులు దుర్గారావు, అబ్దుల్లా, గ్రీన్ అంబాసిడర్లు మరియు షెడ్ మిత్రాలు ఉన్నారు.

పాఠశాలలను పరిశీలించిన డీఈవో చంద్రకళ

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని నూజెండ్ల, ములకలూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ పరిశీలించారు. పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను, పాఠశాలలో విద్యా బోధన, సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతలో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత శాతం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వాడుకులోకి తేవాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పూర్తిగా వాడుకులోకి తేవాలని ఈవోపీఆర్డి షేక్ రబ్బాని అన్నారు. మంగళవారం మండలంలోని తెల్లపాడు, కంభంపాడు, పమిడిపాడు గ్రామాలలో గల సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల సహకారంతో క్లాత్ మిత్రాలు ప్రతిరోజు గ్రామాల్లో ఉన్న చెత్తన స్వీకరించి వర్మి కంపోస్టు తయారు చేసి రైతులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పమిడిపాడు సర్పంచ్ దాసి శ్రీనివాసరావు, కంభంపాడు వైస్ సర్పంచ్ అనిల్, తెల్లబాడు సర్పంచ్ నాగలక్ష్మి వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు హాసన్ పీరా, పాల్గొన్నారు.

'యూత్ ఫర్ మై భారత్' శిబిరంలో వీవీఐటీ విద్యార్థులు

విశాలాంధ్ర-పెదకాకాని : నేషనల్ స్వయం సేవక్(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో అస్సాంలోని అస్సాం అగ్రికల్చరల్ యూనివర్సిటీలో జనవరి 21 నుంచి 27 వరకు నిర్వహించిన జాతి సమగ్రతా శిబిరం 'యూత్ ఫర్ మై భారత్'లో వీవీఐటీ కళాశాలకు చెందిన బీవీ అజయ్ కుమార్, సీహెచ్ జీవన ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారని వీవీఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. యువతను శక్తివంతం చేయడానికి, దేశ నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారభించిన మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి 200 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపిక కాగా, కేవలం వీవీఐటీ కళాశాల నుంచి ఈసీఈ విభాగానికి చెందిన బీవీ అజయ్ కుమార్, సీఎస్ఈ విభాగానికి చెందిన సిహెచ్ జీవన ఎంపిక కావడం విశేషమని వివరించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం ద్వారా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఓటరు అవగాహనా సదస్సులు, పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్న తీరును పరిగణలోనికి తీసుకుని ఈ విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. శిబిరంలో విద్యార్థులు సమైక్యతా, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి అంశాలపై

చర్చలు, సామూహిక కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి పాల్గొన్న 10 మంది విద్యార్థులతో కలిసి తెలుగు సంస్కృతిని ప్రతిభింబించేలా కోలాటం, కూచిపూడి నృత్యం, రంగవల్లులను ఈ శిబిరంలో ప్రదర్శించారని తెలిపారు. అజయ్ కుమార్, జీవనలను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జున రెడ్డి అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఐఎల్‌కే భక్తసింగ్ అభినందించారు.